# సూర్య

చిత్తూరు | తిరుపతి

గురువారం | 29 ఫిబ్రవరి 2024 | పేజీలు 8





## కులాల కురుక్షేత్రంగా 'కుప్పం'..

# వారి ఓట్లపైనే టీడీపీ, వైసీపీ పార్టీల గురి..!





**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** టీడీపీ అధినేత చంద్రబాబుకు లక్ష ఓట్ల మెజారిటీ ఆ పార్టీ టార్గెట్ చంద్రబాబు ఓటమే వైసీపీ ప్లాన్. ఎన్నికలకు ఇంకా నోటిఫికేషనే రాలేదు. ఎన్నికలకు నెల రోజులకు పైగా సమయం కుడా ఉంది. అయితే కుప్పంలో మాత్రం గత 3 నెలలుగా ఎన్నికల హడావుడి తారస్థాయికి చేరింది. చంద్రబాబు ఓ అయితే కుప్పంలో మాత్రం గత 3 నెలలుగా ఎన్నికల హడావుడి తారస్థాయికి చేరింది. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రభావితం చూపే కులాల ఓట్ల కోసం కుల రాజకీయాలకు ప్రధాన పార్టీలు ప్రాధాన్యత ఇస్తున్నాయి. దీంతో హాట్ టాపిక్‌గా మారిన కుప్పం కుల రాజకీయాల పట్ల ఆసక్తి నెలకొంది. ఇందులో భాగంగానే ప్రతిరోజు పోటాపోటీగా ఒకే కులానికి చెందిన టీడీపీ, వైసీపీ నాయకుల మీడియా సమావేశాలు కుప్పం రాజకీయాన్ని మరింత హీట్ పుట్టిస్తున్నాయి. కుప్పంలో బలమైన సామాజిక వర్గాలైన వన్యకుల క్షత్రియ, కురబ, గాండ్ల, బలిజ కులాలకు పార్టీలు ప్రాధాన్యతను ఇస్తున్నాయి. ఇప్పటికే వన్యకుల క్షత్రియుల కమ్యూనిటీ భవనం ప్రారంభ సమయంలో ప్రోటోకాల్ వివాదంతో కుల సంఘాల మధ్య విభేదాలు షురూ అయ్యాయి. తమ కులానికి మేలు చేసింది చంద్రబాబే అంటూ ఒక వర్గం, కాదు కాదు వైసీపీనే న్యాయం చేసిందని మరో వర్గం పోటాపోటీ ఆరోపణలకు దిగుతూ సమావేశాలు చేపట్టాయి. దాదాపు 2.24 లక్షల ఓటర్లు ఉన్న కుప్పం అసెంబ్లీలో వన్నెకుల క్షత్రియ సామాజిక వర్గానిదే ఆధిపత్యం. 55 వేలకుపైగా ఓటర్లున్న వన్నెకుల క్షత్రియ సామాజిక వర్గానికి చెందిన భరత్‌ను ఎమ్మెల్సీని చేసి కుప్పం వైసీపీ ఇన్‌ఛార్జ్‌గా కొనసాగిస్తున్నా.. మరోవైపు చిత్తూరు జిల్లా పార్టీ బాధ్యతలను కూడా అప్పగించింది.

మిగతా 2లో

## కాణిపాకంలో

# వైభవంగా సంకట హర గణపతి వ్రతం

**ఘనంగా బంగారు రథోత్సవం**

**ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మన్ ఎ. మోహన్ రెడ్డి, ఆలయ ఈవో వెంకటేశు**



**ఐరాల, మేజర్‌న్యూస్:** కాణిపాకం స్వయంభూ శ్రీవరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానంలో బుధవారం అత్యంత వైభవంగా ఉదయం. 10 నుంచి 11 గంటల వరకు సాయంత్రం 5 నుంచి 6 గంటల వరకు రెండు బ్యాచ్ లుగా స్వామి వారి ఆస్థాన మండపంలో నిర్వహించిన సంకటహర గణపతి వ్రతంలో పలువురు భక్తులు పూజలు చేసి ముక్కు బడులు తీర్చు కున్నారని ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మన్ ఎ. మోహన్ రెడ్డి,ఆలయ ఈవో ఎ. వెంకటేశులు తెలిపారు. అలాగే సాయంత్రం 7 నుంచి 8 గంటల వరకు బంగారు రథోత్సవం,ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు

మిగతా 8లో

### త్వరలోనే చెవిరెడ్డి అవినీతి చిట్టా విప్పుతా

**పులివర్తి నాని**



2లో..

### రామిరెడ్డిపాలెం నుండి కాంచిపురం వరకు

### జొన్నదంటు పన్ని కట్టే బ్రతుకులు



5లో..

### పోలీస్ స్టేషన్ సందర్శించిన

### ఎస్పీ మల్లిక గర్గ్



4లో..

### ఎం ఎల్ ఏ టికెట్ అడగడం ఏమి తప్పు

(తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్)



మాజీ జెడ్పిటిసి డేవిడ్

.నేను స్థానికుడిని...తొలినుంచి వై సి పి జెండామోసాను... మంత్రి పెద్దిరెడ్డి అనుచరుడుగా పేరుంది..ఆయన అడుగు జాడల్లో ఎప్పటికి నడుస్తున్నాను...దీంతో నాకు సత్యవేడు ఎం ఎల్ ఏ టికెట్ ఇవ్వండి అని అడగడం తప్పేమిటి...దీనిపై నేను అంటే గిట్టని వారు నన్ను అవహేళనగా మాట్లాడుతున్నారు.

2లో..

# కాంగ్రెస్ తోనే ప్రత్యేక హెూదా సాధ్యం

- ప్రతి పేద కుటుంబానికి సంవత్సరానికి లక్ష
- ప్రత్యేక హెూదా మాట తప్పిన బిజెపితో బాబు, జగన్ పయనం
- తిరుపతిలో కాంగ్రెస్ బహిరంగ సభను విజయవంతం చేయండి
- సిడబ్ల్యుసి సభ్యులు గిడుగు రుద్రరాజు పిలుప



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్** ప్రధానమంత్రి అభ్యర్థిగా శ్రీవారి పాదాల చెంత విభజన ఆంధ్రప్రదేశ్ కు పదేళ్లపాటు ప్రత్యేక హెూదా ఇస్తానని చెప్పి మాట తప్పిన వ్యక్తి నరేంద్ర మోడీఅని, అధికారమిస్తే కేంద్రం మెడలు వంచి హెూదా తెస్తామని అధికారంలోకి వచ్చి అధికారం కోసం బిజెపితో జగన్ జతకట్టారని, మరోవైపు చంద్రబాబు మోడీని దూషించి నేడు అధికారం కోసం మోదీతో మళ్ళీ అవుతున్నారంటే చంద్రబాబు, జగన్మోహన్ రెడ్డి ఇద్దరూ బిజెపి భావజాలంలో కలిసిపోయారని సిడబ్ల్యూసి సభ్యులు గిడుగు రుద్దరాజు విమర్శించారు.

మిగతా 2లో

## అనేక సవాళ్లు ఎదురైన కూడా

# మార్కెట్ యార్డు పూర్తి చేశాం..

**దాదాపు రూ.20 కోట్లతో నిర్మించిన పలు కార్యాలయాలు ప్రారంభోత్సవం**

**అభివృద్ధి సంక్షేమమే ల్యక్ష్యంగా జగన్మోహన్ రెడ్డి పాలన**

**మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి**



సోమల,మేజర్ న్యూస్ అనేక సవాళ్లు ఎదురైన కూడా మార్కెట్ యార్డు పూర్తి చేశామని రాష్ట్ర అటవీ,విద్యుత్,గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు.అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి వైఎస్సార్ సీపీ పాలనలో లబ్ది చేకూర్చడం జరిగిందన్నారు.అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలన సాగిస్తున్నారని తెలిపారు కలికిరి, పలమనేరు, మార్కెట్లకు వెళ్లే పని లేకుండా ఇక్కడే రైతులు వ్యాపారం చేసుకోవచ్చన్నారు. టమోట,మామిడీ వ్యాపారం సజావుగా సాగేలా చర్యలు తీసుకుంటామన్నారు

మిగతా 8లో

మొదటిపేజీతరువాయి....

## కులాల కురుక్షేత్రంగా 'కుప్పం'.. వారి ఓట్లపైనే టీడీపీ, వైసీపీ పార్టీల గురి..!

మరోవైపు కురబ ఓట్లపై కన్నేసిన రెండు పార్టీలు క్యాస్ట్ పాలిటిక్స్‌కు తెరలేపాయి. కురబల ఆరాధ్య దైవమైన కనకదాసు విగ్రహాన్ని కుప్పం ప్రభుత్వ ఆసపత్రి సర్కిల్‌లో మంత్రి పెద్దిరెడ్డి చేతుల మీదగా గత డిసెంబర్ 6న ఆవిష్కరించిన వైసీపీ.. ఆ సామాజికవర్గాన్ని తమ ఖాతాలో వేసుకునే ప్రయత్నం చేసింది. ఇక అప్పటి నుంచే కుప్పంలో క్యాస్ట్ పాలిటిక్స్ ఈక్వేషన్స్ రెండు పార్టీలకు ఇంపార్టెంట్ అయ్యాయి. టీడీపీ కూడా కురబ సామాజిక వర్గం ఓట్లను తమ వైపు తిప్పుకునే ప్రయత్నం చేసింది. గత డిసెంబర్ 26న కుప్పంలో పర్యటించిన టీడీపీ అధినేత చంద్రబాబు కురభ భవన్ వద్ద పోటీగా కనకదాసు విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఇక గాండ్ల కులం ఓట్ల కోసం కూడా రెండు పార్టీలు సై అంటే సై అంటున్న పరిస్థితి కుప్పంలో నెలకొంది. గాండ్ల సామాజిక వర్గానికి చెందిన సెంథిల్‌కు వైసీపీ అధిక ప్రాధాన్యతను ఇచ్చింది. ముందు నుంచి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి ముఖ్య అనుచరుడిగా కొనసాగుతున్న సెంథిల్‌కు రెస్కో చైర్మన్ పదవి కట్టబెట్టి కొనసాగిస్తోంది. కుప్పం నియోజకవర్గంలో ఎంతో ప్రాధాన్యత ఉన్న రెస్కో చైర్మన్ పదవిలో కొనసాగుతున్న సెంథిల్.. గాండ్ల సామాజికవర్గాన్ని వైసీపీ వైపు నడిపించే ప్రయత్నం చేస్తున్నారు. దాదాపు 45 వేల ఓట్లు ఉన్న గాండ్ల సామాజికవర్గంలో ఉన్న కీలక నేత సెంథిల్ ఒక సమావేశం ఏర్పాటు చేస్తే.. ఇక కుల సంఘాల ఆత్మీయ సభలకు సమావేశాలకు మీడియాను దూరంగా ఉంచుతున్న రెండు పార్టీలు సోషల్ మీడియాలో మాత్రం విస్తృత ప్రచారం చేసుకుంటున్నాయి. సోషల్ మీడియాలో ఎవరికి వారు ఆయా పార్టీల గురించి పోస్టింగులు, కామెంట్స్ తీవ్ర స్థాయిలో చేసుకుంటున్నాయి. దీంతో ఇప్పుడు కుప్పంలో ఎక్కడ చూసినా ఇదే హాట్ టాపిక్‌గా మారింది. కుప్పం చరిత్రలో ఎన్నడూ లేనట్టుగా ఈ ఎన్నికల్లో కుల రాజకీయాలు తెరపైకి రావడంతో ఇతర ఓటర్ల మధ్య ఆసక్తికరమైన చర్చ నడుస్తోంది. కుప్పంలో దాదాపు 25 వేలకు పైగా ఓటింగ్ ఉన్న బలిజల కోసం రెండు పార్టీలు తంటాలు పడుతున్నాయి. బలిజ భవన్‌తో పాటు శ్రీకృష్ణదేవరాయల విగ్రహాన్ని కూడా ఇప్పటికే మంత్రి పెద్దిరెడ్డి ఆవిష్కరించడంతో ఆ సామాజికవర్గంలోనూ కుల రాజకీయం షురూ అయ్యింది. కుప్పంలో టీడీపీకి పట్టున్న బలిజ సామాజికవర్గం ఆ పార్టీకి అనుకూలంగా ఆత్మీయ సమావేశం నిర్వహించేందుకు హడావుడి చేస్తోంది. ఇలా కులాల మధ్య విభేదాలు రాజకీయ పార్టీలకు కలిసి వచ్చే అంశంగా మారిపోవడంతో కుప్పం రాజకీయం ఒక్కసారిగా వేడెక్కింది. కురబల ఓటింగ్ కోసం కనకదాసు విగ్రహన్ని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, చంద్రబాబు పోటాపోటీగా రెండు విగ్రహాలను ఆవిష్కరించడం చూస్తే కుల రాజకీయం కుప్పంలో ఏ స్థాయిలో నడుస్తుందో అర్థమవుతుంది. ఇదే రీతిలో వన్నెకుల క్షత్రియ లకు రూ.2 కోట్లతో వైసీపీ సర్కార్ వన్యకుల క్షత్రియ భవన్‌ను నిర్మించగా భవన నిర్మాణానికి స్థలం, నిధులు ఇచ్చింది చంద్రబాబేనని టీడీపీ చెప్పుకుంటోంది. ఇక గాండ్ల కులానికి రెండు ఎకరాల స్థలం కేటాయించి కళ్యాణ మండపం నిర్మాణానికి రూ. 2 కోట్లు మంజూరు చేసేందుకు ప్రపోజల్ చేసింది వైసపీ సర్కార్. త్వరలోనే కుప్పంలో జరిగే సీఎం జగన్ పర్యటనలో ఈ మేరకు ప్రకటన చేయనుంది. ఇక నెలన్నార వ్యవధిలో రానున్నది టీడీపీ ప్రభుత్వమేనంటున్న ఆ పార్టీ.. గాండ్లకు తగిన ప్రాధాన్యత ఇస్తామంటూ తమవైపు తిప్పుకునే ప్రయత్నం చేస్తోంది. కుప్పంలో ఎస్సీ, స్టీ ఓటర్లు 35 వేలకు పైగా ఉంటే. ముస్లిం ఓటర్లు 20వేల దాకా ఉన్నారు. ఈ రెండు సామాజిక వర్గాలపైనా దృష్టి సారించిన రెండు ప్రధాన పార్టీలు.. అంబేద్కర్ భవనాలు, కమ్యూనిటీ భవనాల నిర్మాణాలపై హామీలు ఇస్తున్నాయి. ఒక్కో సామాజిక వర్గానికి చెందిన ఓటర్లకు గాలం వేస్తున్న రెండు పార్టీలు. హామీలు, ఇప్పటికే చేసిన పనులు చెప్పుకుంటూ ఒక్కోకులంలో రెండు వర్గాలను ప్రోత్సహిస్తుండటంతో క్యాస్ట్ పాలిటిక్స్ పీక్స్‌కు చేరుకున్నాయి.

# త్వరలోనే చెవిరెడ్డి అవినీతి చిట్టా విప్పుతా...: పులివర్తి నాని

- .కాణిపాకంలో ప్రమాణం చేయడానికి నేను రెడీ... నువ్వు రెడీనా చెవిరెడ్డి
- తిరుచానూరు అనధికార లేఔట్‌ల పై విచారణ చేపడతాం
- చెవిరెడ్డి కనుసన్నలో నడుచుకుంటున్న తిరుచానూరు సర్పంచ్



**తిరుచానూరు, మేజర్‌న్యూస్:** తిరుపతి రూరల్ మండలం తిరుచానూరు పంచాయితీలో బుధవారం "మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని", "బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ" అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంటు అధ్యక్షుడు, చంద్రగిరి నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పులివర్తి నానికి జనసేన, టీడీపీ కార్యకర్తలు బాణాసంచా పేల్చి గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్ళి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను గురించి వివరించారు. మినిమేనిఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా పులివర్తి నాని మీడియాతో మాట్లాడుతూ గత నాలుగున్నర సంవత్సరాలుగా తిరుచానూరులో సిసి రోడ్లు, అండర్ డ్రైనేజీ వ్యవస్థను భ్రష్టు పట్టించారని ఆగ్రహించారు. తిరుచానూరులో అడ్డదిడ్డంగా వంక పోరంబోకు చెరువు పోరంబోకులో అనధికార లేఔట్లు వేసి ప్రజలను మోసగిస్తున్నారని అన్నారు. కోవిడ్ సమయంలో దాతలు విరాళంగా ఇచ్చిన వాటిని పంచి తన సొంత నిధులతో పంచినట్లుగా ప్రజల ముందర నాటకాలు ఆడుతున్నారని దుయ్యబట్టారు. రాయల చెరువు కట్ట విషయంలో సైతం గోరంతను కొండంతలుగా చూపించి కొత్త నాటకానికి తెర తీశారని ఎద్దేవా చేశారు. చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి దాదాపుగా 5000 కోట్ల రూపాయలు అక్రమ ఆస్తులు సంపాదించారని ఆరోపించారు. తిరుచానూరు సర్పంచ్ కె రామచంద్రారెడ్డి సైతం చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కనుసన్నలో నడుచుకుంటున్నారని ఆగ్రహించారు రాబోయే తెలుగుదేశం ప్రభుత్వంలో వీటన్నింటిపై విచారణ జరిపించి దోషులకు శిక్ష పడే విధంగా చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ తిరుపతి రూరల్ మండలం అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి, తిరుచానూరు టిడిపి సీనియర్ నాయకులు నాగూర్ రెడ్డి, రమణా రాయల్ తిరుచానూరు మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి జనసేన తిరుపతి రూరల్ అధ్యక్షులు వెంకట్ రాయల్,చంద్రగిరి నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు మునిరత్నం రెడ్డి తిరుపతి రూరల్ మండలం బిసి సెల్ అధ్యక్షులు మునికృష్ణారెడ్డి తిరుచానూర్ గ్రామ కమిటీ అధ్యక్షుడు కిషోర్ రెడ్డి, తెలుగు యువత హరే రామ్ తదితరులు పాల్గొన్నారు.

# శిలాఫలకాలు తొలగించిన వారిపై ప్రైవేట్ కేసు వేస్తా: జడ్పిటిసి మురళీధర్ రెడ్డి



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ ...** ప్రజల కోరిక మేరకు జడ్పిటిసి సభ్యుడిగా అప్పలాయగుంటలో సచివాలయం, పాలసీతలేఖరణ కేంద్రం, ఆర్బికేలను తగిన ప్రోటోకాల్ ప్రకారం శిలాఫలకాలను అధికారులు అందిస్తే వాటిని ప్రారంబించానని, అయితే తాను ఆవిష్కరించిన శిలాఫలకాలను పంచాయతీరాజ్ అధికారులు పోలీసుల బందోబస్తు మధ్య ఎత్తుకెళ్లిపోయారని వడమాలపేట జడ్పిటిసి సభ్యుడు ఎం.మురళీధర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజాధనంతో నిర్మించిన భవనాలకు తాను ముఖ్యఅతిథిగా వెళ్లి ఆవిష్కరించడం జీర్ణించుకోలేని మంత్రి రోజా అధికారులకు హుకుం జారీ చేసి శిలాఫలకాలను ఎత్తుకెళ్లేలా చేశారని ఆరోపించారు. ఎన్నికల వేళ ఇలాంటి చర్యలు ఎవరికి చెడు చేస్తాయో ఒకసారి ఆలోచించుకోవాలని మంత్రికి సూచించారు. సొంత పార్టీ నేతలపైనే ఈ విధంగా అక్కస్సు చూపిస్తూ అణిచివేతకు గురి చేయడం శోచనీయమని, మీడియా ద్వారా ముఖ్యమంత్రి ఇక్కడి పరిస్థితులను తెలుసుకోవాలని విజ్ఞప్తి చేశారు. మంత్రి రోజాను ప్రజలు వద్దనుకుంటున్నారని, తాను కూడా ప్రజలు వైపే నిలబడతానని స్పష్టం చేశారు. నగిరి నియోజకవర్గ పరిధిలో జరిగిన భూ అక్రమాలపై తాను మాట్లాడడానికి ఏమీ లేదని అంతా అందరికీ తెలుసునని మీడియా అడిగిన ప్రశ్నకు జడ్పిటిసి సభ్యుడు మురళీధర్ రెడ్డి బదులిచ్చారు. శిలాఫలకాలు తీసుకెళ్లడంపై అక్కడి డిఎస్పికి ఫిర్యాదు చేస్తే ఆయన మీకు తెలియదా అని బదులిస్తున్నారని, దీనిపై పంచాయతీరాజ్ అధికారులపై ప్రైవేటు కేసు వేస్తున్నానని అన్నారు. చిత్తూరు జిల్లాకు అభివృద్ధి నిధులు 140 కోట్లు మంజూరు అయితే నగిరి నియోజకవర్గ పరిధిలో 50 లక్షలు కూడా ఖర్చు చేయలేదని ఆరోపించారు. ప్రతి ఒక్కరిపై మంత్రి అక్కస్సు ప్రదర్శించడం ఎన్నికలవేళ మంచిది కాదని, ప్రజాభీష్టం మేరకు ఎన్నికల ఫలితాలు ఉంటాయన్నారు. వడమాలపేట పరిదిలోని పాజిరుడు అరణ్యం భూముల్లో టీటీడీకి 430 ఎకరాలు ఇవ్వడం జరిగిందని, కానీ టీటీడీ ద్వారా ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు నియోజకవర్గ పరిధిలో జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విలేకరుల సమావేశంలో సీతారామపురం మాజీ సర్పంచి వాసుదేవరెడ్డి, తులసి రామ్ రెడ్డి, మునీంద్ర పాల్గొన్నారు.

# ఎం ఎల్ ఏ టికెట్ అడగడం ఏమి తప్పు

**(తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్)...**

నేను స్థానికుడిని...తొలినుంచి వై సి పి జెండా మోసాను...మంత్రి పెద్దిరెడ్డి అనుచరుడుగా పేరుంది..ఆయన అడుగు జాడల్లో ఎప్పటికి నడుస్తున్నాను ...దీంతో నాకు సత్యవేడు ఎం ఎల్ ఏ టికెట్ ఇవ్వండి అని అడగడం తప్పేమిటి...దీనిపై నేను అంటే గిట్టని వారు నన్ను అవహేళనగా మాట్లాడుతున్నారని...దీనిపై మనస్తాపం చెంది చనిపోవాలని అనుకున్నానని మాజీ జెడ్పిటిసి డేవిడ్ వీడియో వైరల్ కలకలం రేపుతోంది.....ఎక్కడో బైట వాళ్లకు ఎం ఎల్ ఏ టికెట్ ఇస్తే ప్రజలకు ఏమి సేవ చేస్తాడని అన్నారు..ఎస్ సి నియోజక వర్గం లో ఎక్కువగా లేబర్ ఉన్న ప్రాంతం లో స్థానికునికి టికెట్ ఇవ్వాలని...నాకు ఇస్తే ఖచ్చితంగా గెలుస్తానని డేవిడ్ పేర్కొన్నారు..అవహేళన మాటలు బాధించి మనస్తాపం తో పురుగుల మందు తాగి చనిపోతున్నట్లు సెల్ఫీ వీడియో లో వైరల్ అవుతోంది..విషయం తెలిసిన బంధువులు హుటాహుటిన డేవిడ్ కోసం ముమ్మరంగా గాలిస్తున్నారు. అయితే మొబైల్ స్విచ్ ఆఫ్ చేసుకుని ఉండడం తో పార్టీ నాయకులు, అనుచరులు, కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు..దీనికి కారణం అయిన వారి పేర్లు పేపర్ లో రాసిపెట్టి పోలీస్ లకు పంపినట్లు డేవిడ్ విడుదల చేసిన వీడియో లో ఉంది...దీంతి డేవిడ్ కోసం పోలీస్ లు గాలిస్తున్నారు..

# కాంగ్రెస్ తోనే ప్రత్యేక హెూదా సాధ్యం

బుధవారం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభలు ఏర్పాటు చేసి రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయాన్ని ప్రజలకు వివరిస్తూ, అధికారం వస్తే కాంగ్రెస్ పార్టీ ప్రజలకు చేసే గ్యారంటీ స్కీములను వివరిస్తూ వస్తున్నామన్నారు. కాంగ్రెస్ చేపడుతున్న సభలకు మంచి ఆదరణ ప్రజల నుండి వస్తోందని, అలానే కాంగ్రెస్ ను వీడిపోయిన వారు తిరిగి కాంగ్రెస్ పార్టీలోకి రావడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. కేంద్రంలో యూపీఏ ప్రభుత్వం వస్తే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హెూదా ఇస్తామని ఇప్పటికే రాహుల్ గాంధీ పలు సందర్భాలలో స్పష్టం చేశారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్లీనరీ సమావేశాల్లోనూ ఏపీకి ప్రత్యేక తరగతి హెూదా, విభజన హామీలు, రాయలసీమ ప్రత్యేక ప్యాకేజీ నిధులను మంజూరు చేయాలని చర్చించామన్నారు. సీఎం జగన్ మోహన్ రెడ్డి తాను అధికారంలోకి వస్తే కేంద్ర ప్రభుత్వం ఇవ్వాల్సిన నిధులను తీసుకువస్తానని చెప్పి ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 16 బిల్లులకు బిజెపి ప్రభుత్వానికి అనుకూలంగా వైసీపీ ఎంపీలు ఓటు వేశారన్నారు. ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టించిన మణిపూర్ ఘటనపై ఒక్క మాట కూడా సీఎం జగన్ మాట్లాడకపోవడం దారుణం అన్నారు. నియంతలా వ్యవహరిస్తూ రాష్ట్రంలో పోలీసులను అడ్డుపెట్టుకొని ప్రజా ఉద్యమాలను, పార్టీల గొంతుకులను పోలీసు చట్టాలతో అణిచివేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరుద్యోగుల ధర్నాలో పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులను అక్రమంగా అరెస్టు చేయడమే ఇందుకు నిదర్శనం అన్నారు. కాంగ్రెస్ పార్టీ పేద వర్గాల అభ్యున్నతికి కృషిచేసిన పార్టీ అని, కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో వైసిపిని ఇంటికి పంపడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రానున్న ఎన్నికల్లో 50 శాతం సీట్లు ఓబీసీలకు ఇవ్వాలని అభిప్రాయ పడుతున్నామని, ఈనెల 29 వరకు దరఖాస్తుల గడువు ఉందన్నారు. ఈ నియోజకవర్గంలో పనికిరాని వాడు, మరో నియోజకవర్గంలో పనికొస్తాడని ఏ విధంగా అనుకుంటున్నారో వైసిపి వాళ్ళకి తెలియాలని వైసిపి రాజకీయ బదిలీలపై రుద్రరాజు వ్యంగంగా స్పందించారు. మార్చి 1న తిరుపతి వేదికగా కాంగ్రెస్ పార్టీ భారీ బహిరంగ సభను నిర్వహించ తలపెట్టిందని, ఈ సభకు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి సచిన్ పైలట్, ఏపీసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు, సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ, ఇతర ప్రముఖులు ఈ బహిరంగ సభకు హాజరవుతారని ఈ సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతమ్, తిరుపతి, చిత్తూరు జిల్లాల అధ్యక్షులు శ్రీనివాసుల రెడ్డి, భాస్కర్, ఏపీసీసీ ఉపాధ్యక్షులు రాంభూపాల్ రెడ్డి, శ్రీరామమూర్తి, శంకర్, తిరుపతి పట్టణ అధ్యక్షులు యార్లపల్లి గోపి, పిసిసి కార్యదర్శి గౌడపేరు చిట్టిబాబు, లీలాశ్రీనివాస్, జావేద్ పాల్గొన్నారు.

# పేదల పార్టీ వైయస్సార్ కాంగ్రెసు పార్టీ

**చెవిరెడ్డి ధ్యానేష్ రెడ్డి,,**

రామచంద్రపురంమేజర్ న్యూస్ ..బడుగు బలహీన వర్గాల పేదల పార్టీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అని చెవిరెడ్డి ధ్యానేష్ రెడ్డి అన్నారు బుధవారం మండలంలోని రాయలు చెరువు పంచాయతీ పరిధిలో రాయలు చెరువు పేట, బాదూరు పేట, ఒడ్డు కాలువులో పల్లెబాట కార్యక్రమంలో పాల్గొన్న ధ్యానేష్ రెడ్డి గడపగడపకు వెళ్ళి తన అన్నయ్య మోహిత్ రెడ్డిని రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో చంద్రగిరి వైయస్సార్ కాంగ్రెసు పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా అత్యధిక మెజారిటీతో గెలిపించాలని మళ్ళీ రాష్ట్ర ముఖ్యమంత్రి గా జగన్ మోహన్ రెడ్డి ఎన్నుకోవాలని విజ్ఞప్తి చేశారు అలాగే సంక్షేమ పథకాలు కరపత్రాలను అందజేస్తూ నవరత్నాలతో రాష్ట్రం సుభిక్షంగా ఉందని పేదల కోసం నిరంతరం పరితపించే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి,అదే స్ఫూర్తితో పెద్ద నాన్న చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ప్రజలకు అందుబాటులో ఉంటూ అండగా నిలుస్తున్నారన్నారు ఈ కార్యక్రమంలో అగ్రి అడ్వైజర్ కమిటీ చైర్మన్ పాతిమపాలు రఘునాథ్ రెడ్డి, రాష్ట్ర గౌడ్ సంఘం డైరెక్టర్ మాదాసు హేమలత మురగయ్య,మండల కన్వీనర్ ఎద్దుల చంద్రశేఖర్ రెడ్డి,టి గిరిధర్ రెడ్డి, డివిజనల్ అధ్యక్షులు, సరసాని చిట్టిబాబు నాయుడు, ముచ్చేలి భాస్కర్ రెడ్డి,దొరస్వామి, రామచంద్రారెడ్డి,పుష్పకాంత్ రెడ్డి, మురళి కృష్ణ రెడ్డి వైఎస్ఆర్ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

## పసుపులేటి వసుధకు ఎస్వీయు డాక్టరేట్



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:**ఎస్వీయూ మనస్త త్వ శాస్త్రం విభాగం పరిశోధక విద్యార్థిని పసుపులేటి వసుధకు డాక్టరేట్ ప్రదానం చేసనట్లు వర్సిటీ పరీక్షల నియంత్రణ అధికారి దామ్లా నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. మనస్తత్వశాస్త్రవిభాగం ఆచార్యులు, ఎస్వీయూ ఉపకులపతి ఆచార్య వి.శ్రీకాంత్ రెడ్డి మార్గదర్శకత్వములో "స్ట్రెస్, సోషల్ సపోర్ట్ అండ్ సైకలాజికల్ వెల్ బీయింగ్ అమాంగ్ ఎల్డర్లీ" అను అంశంపై పరిశోధన గ్రంథాన్ని వర్సిటీకి సమర్పించినట్లు వివరించారు. వసుధ పలు జాతీయ, అంతర్జాతీయ పరిశోధనా జర్నల్స్ లలో అనేక పరిశోధనా పత్రాలను ప్రచురించారు. అనేక జాతీయ, అంతర్జాతీయ పరిశోధనా సదస్సులలో పాల్గొని అనేక పరిశోధనా పత్రాలను సమర్పించినట్లు వివరించారు. పసుపులేటి వసుధకు డాక్టరేట్ డిగ్రీ అవార్డు రావడం పట్ల పలువురు ఆచార్యులు, పరిశోధకులు బంధుమిత్రులు శుభాకాంక్షలు తెలిపారు.

## భారతీయ స్టేట్ బ్యాంకు ఆధ్వర్యంలో అవగాహనా కార్యక్రమం

**కుప్పం, మేజర్‌న్యూస్:**భారతీయ స్టేట్ బ్యాంకు నాబార్డ్ వారి సౌజన్యంతో ఆర్థిక అక్షరాస్యత అవగాహనా కార్యక్రమం కమతమూరు (కుప్పం) బ్రాంచిబ్యాంక్ ల లో ఉండేటటువంటి స్కీమ్స్ గురించి లోన్స్ గురించి ,ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా యోజన అటల్ పెన్షన్ యోజన సామాజిక భద్రత పథకాలు ఇన్సురెన్సుల గురించి, పొదుపు సంగాల గురించి, సైబర్ నేరాల గురించి భూమండలపురం మరియు సింగసముద్రం గ్రామ ప్రజలకు అర్థమయ్యే రీతిలో కళాకారులూ మ్యాజిక్ షో ద్వారా మాటల ద్వారా పాటల ద్వారా తెలియచేసారు. బ్యాంక్ మేనే జర్ సంపూర్ణ, ఫీల్డ్ ఆఫీసర్ రామ్ మూర్తి, ఎం .వి.రూరల్ ఫోక్ ఆర్ట్ ఆర్గనైజేషన్ కళాజాత బృ ందం ,మహేశ్, రాఘవేంద్ర,అశోక్ మరియు బ్యాంకు సిబ్బంది గ్రామ ప్రజలు హాజరుఅ య్యా రు.



# సర్ సీ.వీ రామన్‌ను కీర్తించిన ఏం.ఈ.ఓలు, ఉపాధ్యాయ లోకం



**గంగవరం, మేజర్‌న్యూస్:**మండలంలో బుదవారం జాతీయ సైన్స్ దినోత్స వము ఘనంగా జరిగింది.ఏంఈఓలు వేణుగోపాల్ రెడ్డి,శ్రీనివాసులు పర్య వేక్షణలో సీఆర్పీల పరిధిలో హెచ్ఎం ల ఆధ్వర్యంలో ప్రతి పాఠశాలల నుండి రెండు,మూడు మోడల్స్,ప్రయోగాలను ప్రదర్శింప జేశారు.ప్రదర్శనలో పాల్గొన్న ప్రతి పాఠశాల,విద్యార్థులకు సిఆర్పీ హెచ్ఎం లు బహుమతులు,ప్రశంసా పత్రాలు అందజేశారు.కాగా కొన్ని ఉన్నత పాఠశాలలలో విజ్ఞాన శాస్త్ర ప్రదర్శనలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించి పండుగ వాతావరణాన్ని కల్పించారు.ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఏంఈఓ లు, సిఆర్పీ హెచ్ఎం లు సైన్స్ దినోత్సవమును ఇలా వ్యాఖ్యానించారు.ఇలా వారి మాటల్లోనే....జాతీయ సైన్స్ దినోత్సవం అంటే సి.వి.రామన్ జయంతి అని కొందరు భావిస్తారు. కానీ1928వ సంవత్సరం, ఫిబ్రవరి 28వ తేదీ భారతీయ శాస్త్రవేత్త చంద్రశేఖర్ వెంకట రామన్ (సర్.సి.వి.రామన్) ఒక వి నూత్న, విజ్ఞాన శాస్త్ర ప్రయోగ ఫలితాన్ని ప్రపంచానికి అందజేసిన రోజు "ఏక వర్ణకాంతి, వస్తువుపై పడి పరిచ్ఛేదనం చెందినపుడు బహిర్గత కాంతిలో ఎక్కువ తీవ్రత మరియు తక్కువ తీవ్రత గల్గిన రేఖలు ఏర్పడుతాయి. హెచ్చు తీవ్రత గల్గిన రేఖలను "స్టోక్ రేఖ" లనీ, తక్కువ తీవ్రత గల్గిన రేఖలను ప్రతి లేదా "వ్యతిరేక స్టోక్" రేఖలనీ అంటారు. ఇటువంటి దృగ్విషయాన్ని "రామన్ ఫలితము" అంటారు. ఇక్కడ జరిగే పరిచ్ఛేదనాన్ని రామన్ పరిచ్ఛేదనం లేదా రామన్ స్కేటరింగ్ అంటారు. ఈ దృగ్విషయాన్ని సర్.సి.వి. రామన్ ఫిబ్రవరి 28వ తేదీన వెలుగులోకి తేవడం చేత ఫిబ్రవరి 28వ తేదీని "జాతీయ విజ్ఞాన శాస్త్రదినము"గా ప్రభుత్వం ప్రకటించింది. ఆ రోజును "రామన్స్ దే" అని కూడా అంటారు. ఫిబ్రవరి 28, 1928న సర్ సి.వి.రామన్, తన 'రామన్ ఎఫెక్ట్'ను కనుగొన్నాడు. ప్రపంచ వ్యాప్తంగా భారతదేశానికి ఎనలేని గుర్తింపు తెచ్చిన ఆవిష్కరణ అది. దానికి గుర్తుగా ఈ రోజును భారత ప్రభుత్వం 'జాతీయ సైన్స్' దినోత్సవంగా ప్రకటి ంచింది .భారతదేశానికి సంబంధించి ముఖ్యమైన సమస్యల పరిష్కారంలో, మిగతా దేశాలతో మన దేశాన్ని సమఉజ్జీగా నిలపడంలో, ప్రపంచస్థాయిలో అగ్ర నాయకత్వ స్థితికి చేర్చడంలో, ఇలా ఇంకా ఎన్నో సాధించాలనుకోవడంలో, సాధించడంలో శాస్త్ర సాంకేతిక రంగాల పాత్ర, శాస్త్రజ్ఞుల పాత్ర విలువకట్టలేనిది. జాతీయ స్థాయిలో సైన్స్ స్ఫూర్తిని చాటడం, వ్యాప్తి చేయడం ఈ నేషనల్ సైన్స్ డే లక్ష్యాలు. ఈ రోజున అన్ని ప్రభుత్వ జాతీయ సంస్థలయిన డిఆర్డిఓ, ఇస్రో వంటి సంస్థల్లోకి ఎటువంటి ముందస్తు అనుమతి లేకుండానే సందర్శనకు అనుమతినిస్తారని తెలియపరిచారు.

# బిసిఎం స్కూల్లో ఘనంగా "సైన్స్ దినోత్సవం"



**తిరుపతి అర్బన్, మేజర్‌న్యూస్:**బుధవారం స్థానిక మంగళం లోని బాలచంద్రా మెమోరియల్ స్కూల్ (బిసిఎం స్కూల్) నందు ఘనంగా సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుపతి రీజినల్ సైన్స్ సెంటర్ ప్రాజెక్ట్ కో–ఆర్డినేటర్ శేఖర్, శ్రీరామ్ ఇంజనీరింగ్ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ ముని శంకర్, వాసులు మాట్లాడుతూ.. మిత్రులు సైన్స్ గురించి అలాగే సైన్స్ యొక్క ఆవశ్యకత గురించి, గొప్పతనాన్ని గురించి విశదీకరించారు. ప్రత్యేకంగా సైన్స్ నమూనాలు పాఠశాల ఆవరణ మొత్తం కనుల విందుగా ఎంతో ఆహ్లాదకరమైన, ఆకర్షణీమైన వాతావరణంతో నెలకొన్నది. ప్రత్యేకంగా గ్లోబ్ కూలింగ్, డయాలసిస్, వాటర్ డిస్టిలేషన్, మ్యాజిక్ ట్యాప్ డ్రిప్ ఇరిగేషన్,ఫ్రీ ఎలక్ట్రిసిటీ జనరేషన్,ఇలా అనేక ప్రాజెక్టులను విద్యార్థులు అందరూ ప్రదర్శనలు ఇచ్చారు. కార్యక్రమంలో భాగంగా పాఠశాల వ్యవస్థాపకుడు కృష్ణమూర్తి నాయుడు మాట్లాడుతూ సైన్స్ మన జీవితంలో ఎన్నో రకాలైనటువంటి మార్పులను, ఆధునీకరణను అదేవిధంగా సాంకేతిక పరిజ్ఞానం పరంగా వివిధ రకాలైనటువంటి వాటి గురించి ఆయన కూలంకషంగా వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ప్రియ, ప్రిన్సిపాల్ సుకన్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రపంచంలో జరిగే ప్రతి పని సైన్స్‌తో ముడిపడిఉంది



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:**ప్రపంచంలో జరిగే ప్రతి పని సైన్స్ తో ముడిపడి ఉందని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.విజయులు రెడ్డి పేర్కొన్నారు. బుధవారం కళాశాలలో ఫిజిక్స్, కెమిస్ట్రీ విభాగాల ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సం దర్భంగా యువతలో సైన్స్ పట్ల పరిశోధనలు, నూతన ఆవిష్కరణలు పట్ల ఆసక్తి పెంచుకోవాలని ఫిజిక్స్ విభాగాదిపతి బాలసుబ్రమణ్యం ఆచారి, కెమిస్ట్రీ విభాగాదిపతి హరిబాబు తెలిపారు. భారతీయ భౌతిక శాస్త్రవేత్త సర్ సివి రామన్, రామన్ ప్రభావాన్ని కనుగొన్నందుకు గుర్తుగా ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28 ని జాతీయ సైన్స్ దినోత్సవాన్ని జరుపుకుంటున్నట్లు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు స బ్బారావు, సీఎన్.లత, కార్తీక్, జోగి ప్రసాద్, లావణ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

## జాతీయ పోటీలకు దరఖాస్తులు ఆహ్వానం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:**అభినయ ఆర్ట్స్ ఆధ్వర్యంలో జూలై 20 నుంచి 28 వరకు తిరుపతిలో నిర్వహించనున్న జాతీయస్థాయి నాటక, నృత్య పోటీలకు దరఖాస్తుల ఆహ్వానిస్తున్నట్లు అభినయ ఆర్ట్స్ వ్యవస్థాపక కార్యదర్శి బి.యన్.రెడ్డి తెలిపారు. బుధవారం ప్రెస్ చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. భారతీయ సంస్కృతి సాంప్రదాయాలకు అద్దంపట్టే నాటకాలు నృత్య కళలను ప్రోత్సహిస్తూ గత 23 సంవత్సరాలుగా నిరంతరాయంగా జాతీయస్థాయిలో నాటక నృత్య పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. 24వ వార్షిక లో భాగంగా 9 రోజులు పాటు మహతి కళాక్షేత్రంలో ఈ పోటీలు జరుగుతుందన్నారు. ఈ పోటీలలో పాల్గొని కళా సంస్థలు, కళాకారులు ఏప్రిల్ 19వ తేదీ లోపు తమ దరఖాస్తులను పంపాల్సి ఉంటుందన్నారు. అనంతరం మే 20 తేది నుంచి పౌరాణిక, సాంఘిక నాటికలు ప్రాథమిక పరిశీలన ప్రారంభమవుతుందన్నారు. నాటక పోటీలతో పాటు శాస్త్రీయ, జానపద నృత్యాలు పోటీలు కూడా చేపడుతున్నట్లు తెలిపారు. ఆసక్తి గలవారు ఈ పోటీలకు దరఖాస్తులు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. మరిన్ని వివరాలకు 9581154667 ను సంప్రదించాలని కోరారు. ఈ సమావేశంలో అభినయ్ ఆర్ట్స్ ఉపాధ్యక్షుడు నాయుడు ఏ అంకమ నాయుడు, గౌరవ సలహాదారుడు పి ఆర్ నాయుడు, సభ్యులు కోటేశ్వరరావు, బాలాజీ పాల్గొన్నారు.

## జిల్లా బాక్సింగ్ క్రీడాకారులు ఎంపిక

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:**జిల్లా బాక్సింగ్ అసోసి యేషన్ ఆధ్వర్యంలో బుధవారం తుమ్మలగుంట స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో నిర్వహించిన కార్యక్రమంలో తిరుపతి జిల్లా సబ్ జూనియర్ బాక్సింగ్ జట్టును ఎంపిక చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా డి ఎస్ డి ఓ సయ్యద్, గౌరవ అతిథిగా తిరుపతి జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు వై ప్రవీణ్, ప్రత్యేక ఆహ్వానితులుగా కార్యదర్శి శ్రీధర్, ఎం హేమ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సయ్యద్ మాట్లాడుతూ బాక్సింగ్ క్రీడలో ప్రపంచ ఛాంపియన్ మైక్ టైసన్ను ఆదర్శంగా తీసుకొని పట్టుదల క్రమశిక్షణతో ఈ క్రీడలో రాణించాలన్నారు. ప్రవీణ్ మాట్లాడుతూ వచ్చే నెల ఒకటో తేదీ నుంచి మూడో తేదీ వరకు విశాఖపట్నంలో జరిగే స్టేట్ చాంపియన్షిప్నలో పాల్గొనేందుకు ఎంపిక చేసిన క్రీడాకారులు పాల్గొంటారన్నారు. ఈ సందర్భంగా కైలాస్ తిరుపతి జిల్లా కోర్టు కైలాస్ ఎన్నికైన జట్టును ప్రకటించారు. ఎంపిక చేసిన బాలురు జట్టులో వై.ఆదర్శ్ కుమార్, ఎన్.ధనుష్, శశిధర్, జీ.కార్తీక్, తేజ, వి కార్తీక్, కే నిరంజన్ ఉన్నారు. అలాగే బాలికల జట్టులో కే గంగన,వి.జోష్ణ,యు హర్ష, ఎంపిక య్యారు



## అనాథ శవానికి పంచాయతీ దహన క్రియలు

**కార్వేటి నగరం, మేజర్‌న్యూస్:**కార్వేటి నగర్ మేజర్ పంచాయతీ వారపు సంత సమీపంలో గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న అతన్ని స్థానికులు వైద్య సిబ్బందికి సమాచార అందించడంతో 108 వాహనం ద్వారా కార్వేట నగరం కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో చికిత్స గత నాలుగు రోజులు చిక్కిచి నిర్ణయించుకుని బుధవారం సాయంత్రం స్థానిక పోలీసులు, వైద్య సిబ్బంది, పంచాయతీ సిబ్బంది మృతి చెందిన శవాన్ని స్వాధీనం చేసుకొని నాగల గుంట వద్ద దహన క్రియలు నిర్వహించారు.



## రెండు లక్షల రూపాయల కర్నాటక మద్యం స్వాధీనం - వ్యక్తి అరెస్ట్



**పెద్దపంజాణి, మేజర్ న్యూస్ :**కర్నాటక రాష్ట్రానికి చెందిన మద్యం వ్యాపారం చేసి అధిక లాభం పొందాలనే ఉద్దేశ్యంతో రాబోవు ఎలక్షన్లో మద్యం నిలువ ఉంచి సరఫరా చేయడానికి కర్నాటక మద్యంను అక్రమంగా తరలిస్తున్న ఓ వ్యక్తిని అరెస్టు చేసి అతను వ్యక్తి నుండి కర్ణాటక మధ్యాన్ని మద్యం తరలిస్తున్న వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు పలమనేరు పోలీసులు తెలిపారు. చిత్తూరు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పలమనేరు డి.ఎస్.పి మహేశ్వర్ రెడ్డి గారి అధ్వర్యంలో పలమనేరు అర్బన్ పోలీస్ ఇన్స్ పెక్టర్ చంద్రశేఖర్, ఎస్ఐలు శివ శంకర్ , సహదేవి వారి సిబ్బందితో కలిసి మంగళవారం రాత్రి బెంగుళూరు– చెన్నై రోడ్డు లో కేటిల్ ఫారం వద్ద ఒక వ్యక్తి కారు లో కర్నాటక కు చెందిన మధ్యంను తీసుకొని వస్తున్నాడనే సమాచారంతో వాహనాన్ని తనిఖీ చేయగా బంగారుపాళ్యం మండలం, గొల్లపల్లి గ్రామానికి చెందిన ఆనంద నాయుడు కుమారుడు 57 సంవత్సరాల వయసులో గల ప్రకాష్ నాయుడు కారులో వెనుక ఉన్న డిక్కీని తెరచి చూడగా, అందులో కర్నాటక రాష్ట్రానికి చెందిన 180 ఎంఎల్ 864 , 90 ఏంఎల్ 384 టెట్రా ప్యాకెట్లు మొత్తం విలువ రెండు లక్షలు విలువ చేసే మద్యంతో పాటు, కేఏ51ఎంఎల్ 3753 నంబరు గల ఎనిమిది లక్షల రూపాయలు విలువచేసే కారు స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.ముద్దాయి ప్రకాష్ నాయుడు పై గతంలో బంగారుపాళ్యం పోలీసు స్టేషన్ లో ఐదు, అలిపిరి పోలీస్ స్టేషన్ లో ఒక క్రిమినల్ కేసు,మదనపల్లి టూ టౌన్ పోలీసు స్టేషన్ లో ఒక క్రిమినల్ కేసు, మొత్తం ఆరు క్రిమినల్ కేసులు ఉన్నాయని కూడా పోలీసులు తెలిపారు.

# యువత ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

## యువతకు బొజ్జల సుధీర్ రెడ్డి పిలుపు.. శ్రీకాళహస్తిలో తెలుగు యువత ఆధ్వర్యంలో భారీ స్కూటర్ ర్యాలీ



మాట్లాడుతున్న బొజ్జల సుధీర్ రెడ్డి


ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్ :** వచ్చే సార్వత్రిక ఎన్నికలలో 18 సంవత్సరాలు నిండిన యువత ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని శ్రీకాళహస్తి టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి బొజ్జల సుధీర్ రెడ్డి యువతకు పిలుపునిచ్చారు. బుధవారం శ్రీకాళహస్తి పట్టణంలో తెలుగు యువత తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు అక్షింతల కృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో మై ఫస్ట్ ఓట్ ఫర్ సిబిఎన్.మై ఫస్ట్ ఓట్ ఫర్ బొజ్జల కార్యక్ర మంలో భాగంగా అక్షింతల కృష్ణ యాదవ్, టి ఎన్ ఎస్ ఎఫ్ నాయకులు కోబాకో లక్ష్మణ్ హేమంత్ ల ఆధ్వర్యంలో భారీ స్కూటర్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్కూటర్ ర్యాలీ పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి చేరుకుంది. ఈ సందర్భంగా యువతను ఉద్దేశించి బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఐదేళ్లకు ఒకసారి జరిగే సార్వత్రిక ఎన్నికలలో యువత ఓటును మంచి లక్షణాలు ఉన్న నాయకుడిని ఎన్నుకోవాలని కోరారు. రాష్ట్రం అభివృద్ధి దిశలో పరుగులు తీయాలంటే వచ్చే ఎన్నికలలో యువత అంతా తెలుగుదేశం పార్టీకి ఓట్లు వేసి గెలిపించాలని ఆయన కోరారు. అనంతరం తెలుగు యువత తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు అక్షింతల కృష్ణ యాదవ్ మాట్లాడుతూ వైసిపి పాలనలో యువతకు చేసింది ఏమీ లేదని, జాబ్ క్యాలెండర్ పేరుతో యువతను నిరుద్యోగులను మోసం చేశారన్నారు. ఉద్యోగాలు లేక, వయసు మీద పోవడముతో చాలామంది రాష్ట్రవ్యాప్తంగా ఆత్మహత్యలకు పాల్పడ్డారని మా ఆత్మహత్యలకు ముఖ్యమంత్రి జగన్ రెడ్డి బాధ్యత వహించాల్సి ఉందన్నారు. ఏది ఏమైనా వచ్చే సార్వత్రిక ఎన్నికలలో 18 సంవత్సరాల నుండి మంచి నాయకత్వ లక్షణాలు, రాష్ట్రం అభివృద్ధి చెందడంతో పాటు నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు రావాలంటే శ్రీకాళహస్తిలో బొజ్జల సుధీర్ రెడ్డికి, నారా చంద్రబాబునాయుడుకు ఓట్లేసి గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత నాయకులు కె.వి.ప్రతాప్ కయురీ దిలీప్ చందు వినయ్ మరియు టీఎన్ఎస్ఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా వైజ్ఞానిక దినోత్సవం వేడుకలు


సైన్స్ ప్రదర్శన నిర్వహిస్తున్న విద్యార్థులు

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** జాతీయ వైజ్ఞానిక దినోత్సవం పురస్కరించుకొని మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలో బుధవారం ఘనంగా వేడుకలు జరుపుకున్నారు. పాఠశాలలో విద్యార్థులు సైన్స్ ప్రదర్శనలను నిర్వహించి పలువురిని ఆకట్టుకున్నారు దేవళం పేట సమీపంలోని సోక్రటీస్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో కరస్పాండెంట్ గుణశేఖర్ ఆధ్వర్యంలో విద్యార్థులు సైన్స్ ఎగ్జిబిషన్ను ప్రదర్శించారు. కార్యక్రమానికి దేవళం పేట ఇండియన్ బ్యాంక్ మేనేజర్ నాగరాజు హాజరై ఉత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. అదేవిధంగా పలు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు సర్ సివి రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసిసైన్స్ ప్రదర్శనలను నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

## తిరుపతిలో మార్చి 1నజరిగే బహిరగసభ ను జయప్రదం చేయాలి

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు హుమేష్


మాట్లాడుతున్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** మార్చి 1 వ తేదీన తిరుపతిలో జరిగే భారీ బహిరంగసభ ను జయప్రదం చేయాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కందుకూరిహుమెస్ బుధవారం పిలుపునిచ్చారు. బహిరంగ సమావేశానికిగంగాధర నెల్లూరు నియోజకవర్గంలోని ఆరు మండలాలకాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తరలిరావాలని ఆయన కోరారు. బహిరంగ సభకు జాతీయ నాయకులు సచిన్ పైలట్ , సి డబ్ల్యూ సి ప్రత్యేక ఆహ్వానితులు గిడుగు రుద్రరాజు, సి డబ్ల్యుసి సభ్యులు రఘువీర రెడ్డి ,పీసీసీ అధ్యక్షురాలు షర్మిల రెడ్డి , రాయలసీమ జిల్లాల ఇంచార్జ్ రాష్ట్ర కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతమ్ మాజీ అధ్యక్షులు సాకే శైలానాథ్ , మాజీ కేంద్ర మంత్రి చింతా మోహన్ , రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్లు రాష్ట్ర ఉపాధ్యక్షులు , ప్రధాన కార్యదర్సులు, డిసిసి అధ్యక్షులు పోటుగారి భాస్కర్ తిరుపతి జిల్లా అధ్యక్షులు శ్రీ పంటా శ్రీనివాసులు రెడ్డిమరియు చిత్తూరు జిల్లా అధ్యక్షులు పోటుగారి భాస్కర్ తదితరులు హాజరు కానున్నట్లు ఆయన తెలిపారు

## విద్యార్థుల్లో శాస్త్రీయ వైఖరి పెంపొందించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉంది

### జిల్లా విద్యాశాఖ అధికారులు:



సైన్స్ మేళాను పరిశీలిస్తున్న జిల్లా విద్యాశాఖాధికారులు

**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** బావి భారత పౌరులైన విద్యార్థుల్లో శాస్త్రీయ వైఖరిని పెంపొందించాల్సిన బాధ్యత నేటి తరం ఉపాధ్యాయులకు ఉందని ఉమ్మడి జిల్లా విద్యాశాఖ అధికారులు శేఖర్ దేవరాజులు పేర్కొన్నారు. కార్వేటి నగర్ లో ఉన్న జిల్లా విద్యా శిక్షణ సంస్థ ఛాత్రోపాధ్యాయులు తయా రుచేసిన సైన్స్ మేళాను వారి ప్రారంభించారు. మండలంలో ఉన్న ప్రభుత్వ ప్రైవేటు, డిగ్రీ కళాశాల, జూనియర్ కళాశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, బాలికల ఉన్నత పాఠశాల, బాలికల జూనియర్ కళాశాలలో బుధవారం ఏర్పాటు బుధవారం ఏర్పాటు చేసిన సైన్స్ ప్రదర్శన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా విద్యాశాఖ అధి,కారులు మాట్లాడుతూ ప్రపంచీకరణ సైన్స్ లో భార తదేశ ముందడుగు ఎయాలని ప్రభుత్వ నినాదాన్ని విద్యార్థులలో పెంపొందించాలని కోరారు. ప్రశ్నించే తత్వం ద్వారా శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొంది ంచ్వచ్చు అన్నారు. విద్యార్థులచే సైన్స్ నమూనా తయారు చేయడం ద్వారా నూతన ఆవిష్కరణకు నాదికలు పుతుందన్నారు. సైన్స్ అభివృద్ధిలో ప్రపంచంలో అనేక దేశాలు ముందంజలో ఉందన్నారు. ప్రత్యేకంగా ఏర్పా టు చేసిన సైన్స్ ప్రదర్శనలో పాల్గొన్న వారికి సర్టిఫికె ట్లు బహుమతి ప్రధానం చేశారు. సైన్స్ అధ్యాపకులు మాట్లాడుతూ విద్యార్థుల్లో విజ్ఞానం పెంపొంది ంచ దానికి విజ్ఞానమేల దోహదపడుతున్నారు. ప్రధానో పా ధ్యాయులు, సైన్సు ఉపాధ్యాయులు, డైట్ అధ్యాప కులు నిర్మల దేవప్రసాద్ నాగరాజు నాయక్ శ్రీనివా సులు, చంగల్ రాజు, సుబ్రహ్మణ్యం, ఛాత్రోపా ధ్యా యులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్ సందర్శించిన ఎస్పీ మల్లిక గర్గ్


అధికారులకు సూచనలు ఇస్తున్న ఎస్పీ మల్లిక గర్గ్

**సత్యవేడు,మేజర్ న్యూస్ :**
తిరుపతి జిల్లా సత్యవేడు పోలీస్ స్టేషన్ను జిల్లా ఎస్పీ మల్లిక గర్గ్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లా ఎస్పీ మల్లిక గార్గ్ పోలీస్ స్టేషను తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మల్లిక గర్గ్ మీడియాతో మాట్లాడుతూ సత్యవేడు పోలీస్ స్టేష న్లో సిబ్బంది కొరతను తీర్చడానికి అవసరమైన చర్యలు తీసు కుంటామన్నారు. అలాగే సత్యవేడు తమిళనాడుకు సరిహద్దున ఉం డటం వల్ల ఎన్నికల నేపథ్యంలో సరిహద్దు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన పోలీసు తనిఖీ కేంద్రాలను నిరంతరము కొనసాగేలా పరి శీలిస్తామన్నారు. అంతకుముందు స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ కా ర్యాలయం,సబ్ ఇన్స్పెక్టర్ కార్యాలయమును తనిఖీ చేసి పలు రి కార్డులను పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఏసిబీ అడిషనల్ ఎస్పీ రాజేంద్ర,ఎస్బి డిఎస్పి భాస్కర్ రెడ్డి,పుత్తూరు డిఎస్పి శ్రీనివాస రావు, స్థానిక సీఐ దివాకర్ రెడ్డి,ఎస్సై వీరాం జనేయులు తదిరులు ఉన్నారు.

## అందరికీ రక్షణగా జగనన్న ఆరోగ్య సురక్ష.

### మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్.

**కుప్పం, మేజర్ న్యూస్:** కుప్పం మున్సిపల్ పరిధిలోనీ 16, 17 వార్డులకు సంబంధించి సచివాలయం 2 లో ఆరోగ్య సురక్ష కార్యక్రమంను బుధవారం నిర్వచించారు. " జగనన్న ఆరోగ్య సురక్ష " కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్ పాల్గోన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఈ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం వైద్య పరీక్షలు,చికిత్స పూర్తిగా ఉచితమని తెలిపారు. ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా అందరికీ మొదట ఇంటింటికి వెళ్లి వైద్య సిబ్బంది ప్రతి ఒక్కరికి వైద్య పరీక్షలు నిర్వహి స్తారని, కుప్పం పట్టణం ప్రజలు ఇలాంటి మంచి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని ఆరోగ్య వంతులుగా ఉండాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్యాన్ని రక్షించేందుకు వీలుగా సురక్ష కార్యక్రమం చేపట్టారు అని అన్నారు. ప్రజలు సౌకర్యాలను వినియోగించుకోవాలని కోరారు. రోగులను పర్యవేక్షించేందుకు స్పెష లిస్ట్ డాక్టర్ లు ఉన్నారని ఆయన చెప్పారు.

## ఘనంగా ఎంపీడీఓ సుబ్రహ్మణ్యం పదవీ విరమణ సన్మానం


ఎంపీడీవో సుబ్రమణ్యంను సన్మానిస్తున్న దృశ్యం

**వరదయ్యపాలెం, మేజర్ న్యూస్..** వరదయ్యపాలెం ఎంపీడీఓ కే సుబ్రహ్మణ్యం తన 62 సంవత్సరాల పూర్తయిన సందర్భంగా పదవీవిరమణ సన్మాన కార్యక్రమంను ఆర్ ఆర్ రెసిడెన్సీ నందు ఘనంగా నిర్వహి ంచారు. రాజకీయ నాయకులు,స్థానిక ప్రజా ప్రతిని ధులు,సహ ఉద్యోగులు,గతంలో కలసి పనిచేసిన శ్రేయోభిలాషులు,సచివాలయం కార్యదర్శులు,డిజిటల్ అసిస్టంట్లు,సచివాలయం సిబ్బంది,మీడియా ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. జూనియర్ అసి స్టె ంట్,సీనియర్ అసిస్టెంట్,ఎంపీడీఓ గా సుబ్రహ్మణ్యం సేవలను వక్తలు ప్రసంశించారు .వరదయ్య పాలెంతో ఎంపీడీఓ సుబ్రహ్మణ్యంకు ప్రత్యేక అనుబంధం ఉం దని,గత ప్రభుత్వ ంలోను,ప్రస్తుత ప్రభుత్వంలోను నా యకులను సమన్వయము చేసుకుంటూ, ప్రజలకు ప్రభుత్వ కార్యక్రమాలు అబదజేయడంలో తనకు తనే సాటి అని పలువురు తెలిపారు. ఫ్రెండ్లీ మేన్,పొలైట్ మేన్ అంటూ విధినిర్వహణలో ప్రజలను, తన పరిది లోని అధికారులను అందరినీ కలుపుకుంటూ, ఎంతో ఓపికగా తన లక్ష్యాలను ఆదిగమి ంచేవారు అని కితా బు ఇచ్చారు. ఈ సంద ర్భాన్ని పురస్కరించుకొని సతీ స మేతంగా ఎంపీడీఓ సుబ్రహ్మణ్యంను ఘనంగా సత్కరి ంచి,జ్ఞాపికలను అందించారు. తను ఉద్యోగంలో చేరిన ప్పటినుండి పదవి విరమణ పొందేవరకు అనేకమంది తనకు సహాయ,సహకారం అందించారని, అందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ మధురానుభూతిని తన జీవితంలో మరువలేనని అన్నారు.

### మార్చి 3 న తిరుపతి లో

## డ్రామా జూనియర్స్ ఆడిషన్స్..

**తిరుపతి, మేజర్ న్యూస్ :**
ప్రతిభావంతులైన చిన్నారులను ప్రోత్స హించేందుకు జీ తెలుగులో ప్రసారమయ్యే డ్రామా జూనియర్స్ సీజన్ సెవెన్ ఆడిషన్స్ మార్చి మూడవ తేదీన తిరుపతిలో నిర్వహి స్తున్నట్లు ఆ కంపెనీ ప్రతినిధి ప్రసాద్ తెలిపారు. బుధవారం తిరు పతిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు తెలిపారు. ఈ అడిషన్స్ తిరుపతి లోని హోటల్ పి ఎల్ ఆర్ గ్రాండ్ లో మూడవ తేదీ ఉదయం 10 గంటల నుండి సాయం త్రం నాలుగు గంటల వరకు నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ ఎడిషన్స్ లో మూడు సంవత్సరాల నుండి 13 సంవత్సరాల లోపు వయసు కలిగిన వారు పాల్గొనవచ్చునని తెలిపారు. తెలుగు రాష్ట్రా లలోని చిన్నారులను నటన ప్రతిభను వెలుగులో గుర్తించే లక్ష్యంతో డ్రామా జూనియర్స్ సీజన్ సెవెన్ త్వరలో ప్రారంభించినట్లు చెప్పారు ఇప్పటికే విజయవంతంగా ఆరు సీజన్లు పూర్తి చేసుకున్న డ్రామా జూనియర్స్ మరో సీజన్తో తెలుగు ప్రేక్షకులకు అలరించేందుకు సిద్ధమవుతుందని ప్రసాద్ పేర్కొన్నారు. ఇతర వివరాలకు 9100054301 కు సంప్రదించాలని కోరారు

# మేము సైతం రాజ్యాధికార దిశగా అడుగులు

- మేము సైతం రాజ్యాధికార దిశగా అడుగులు
- రెడ్డి కమ్మ సామాజిక వర్గాలకు మేమే పోటీ
- సార్వత్రిక ఎన్నికల సమీపిస్తున్న కొద్ది ఏకమవుతున్న బీసీలు
- చిత్తూరు జిల్లాలోని ఏడు నియోజకవర్గాల్లో రెండు అసెంబ్లీ ఒక ఎంపీ స్థానాలు ఎస్సీ రిజర్వు
- మిగతా ఐదు నియోజకవర్గాల్లో సత్తా చూపనున్న బీసీ దిగ్గజాలు
- తెరపైకి కొత్త ముఖాలు
- కాంగ్రెస్ పార్టీలో మరింత మంది బీసీలకు సముచిత న్యాయం కల్పించే అవకాశం

# బడుగులు కాదు.. మేం.. బడా బాబులం




**చిత్తూరు బ్యూరో, మేజర్ న్యూస్ :**

ఏపీలో 2024 సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న కొద్ది అధికార పార్టీ వైయస్సార్సీపి ప్రతిపక్ష పార్టీలైన టిడిపి జనసేన కాంగ్రెస్ బిజెపి బి.ఎస్.పి పార్టీల అధిష్టాన పెద్దల గుండెల్లో రైళ్లు పరుగులు తీస్తున్నాయి. ఆయా పార్టీలు గెలుపు గుర్రాల అభ్యర్థుల రేసులో తల మునకలవుతున్నారు. మొదటగా అధికార పార్టీ వైసిపి చిత్తూరు జిల్లాలో ఆయా నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి రేసులో ఉన్న అభ్యర్థులను ప్రకటించిన నేపథ్యం. అయితే జనసేన టిడిపి పొత్తుల నేపథ్యంలో కొంత ఆలస్యంగా ప్రతిపక్ష పార్టీలు ఆయా నియోజకవర్గాలకు అభ్యర్థులను ప్రకటించారు. చిత్తూరు జిల్లాలో ని పుంగనూరు నగరి గంగాధర్ నెల్లూరు చిత్తూరు పూతలపట్టు పలమనేరు కుప్పం ఏడు నియోజకవర్గాల్లో గంగాధర నెల్లూరు పూతలపట్టు రెండు నియోజకవర్గాలు ఎస్సీ రిజర్వేషన్. అదే తరహాలో చిత్తూరు ఎంపీ స్థానం కూడా ఎస్సీ రిజర్వేషన్. మిగతా ఐదు నియోజకవర్గాల్లో బీసీలు 2024 సార్వత్రిక ఎన్నికల్లో తమ సత్తా ఏమిటో చూపిస్తామని ఎమ్మెల్యే అభ్యర్థి రేసులో పరుగులు తీస్తున్నారు. అయితే మొత్తం మీద చిత్తూరు జిల్లాలో ని ఐదు నియోజకవర్గాల్లో రెడ్డి కమ్మ సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యేలు అధిక సంఖ్యలో గెలిచిన దాఖలాలు. అయితే ఈ పర్యాయం రెడ్డి కమ్మ సామాజిక వర్గానికి మేమేమి తీసిపోము అంటూ పోటీల్లో నిలబడి గట్టి పోటీ ఇచ్చేందుకు బడుగులు ప్రయత్నిస్తున్నారు. మేము బడుగులము కాదు బడా బాబులం అంటూ రెడ్డి కమ్మ సామాజిక వర్గానికి సవాల్ విసురుతున్నారు. గత ఉమ్మడి చిత్తూరు తిరుపతి జిల్లాల సార్వత్రిక ఎన్నికల్లో ప్రధానం గా పుంగనూరు ఎమ్మెల్యే రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి హవా కొనసాగింది. రెండు ఉమ్మడి రాష్ట్రాల్లో అధికార పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించడంలో ఆయన కీలక పాత్ర వహించారు. అయితే రాష్ట్ర జిల్లాల విభజన నేపథ్యంలో తిరుపతి జిల్లాను పక్కన పెడితే చిత్తూరు జిల్లాకు మాత్రమే మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పరిమితమయ్యారని చెప్పక తప్పదు. అయితే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కి ఈ పర్యాయం బడుగుల నుంచి గట్టి పోటీ ఎదుర్కోవాల్సి వస్తుంది. నగరి నియోజకవర్గానికి వస్తే రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలుపొంది ప్రస్తుతం మంత్రిగా ఉన్న ఆర్కే రోజా కు ఈ పర్యాయం ప్రత్యర్థి కమ్మ సామాజిక వర్గానికి చెందిన టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గాలి భాను ప్రకాష్ గట్టి పోటీ ఇచ్చే అవకాశం కనిపిస్తుంది. ఈ నియోజకవర్గంలో బీసీల పరిస్థితి కాస్త తక్కువ అని చెప్పవచ్చు.

గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ ఎస్సీ రిజర్వేషన్. ఈ నియోజకవర్గంలో జీడీ నెల్లూరు ఎమ్మెల్యే రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కే నారాయణస్వామి అలాగే టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఎంవి థామస్ మధ్య హేమహేమి పోటీ జరగనుంది. అయితే జీడి నెల్లూరు నియోజకవర్గంలో ఎన్నికల సమీపిస్తున్న కొద్ది వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మారే అవకాశం ఉంటుందని విశ్వసనీయ సమాచారం. ఇంకా చిత్తూరు నియోజకవర్గానికి వస్తే ఇప్పటికే వైయస్సార్సీపి పార్టీలో బిసి వర్గానికి చెందిన ఆరని శ్రీనివాసులు ప్రస్తుతం ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు. అలాగే చిత్తూరు నియోజకవర్గంలో బిసి వర్గానికి చెందిన మొదలియార్ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ బుల్లెట్ సురేష్ మరో బిసి వర్గానికి చెందిన షణ్ముగం అలాగే వన్నె కుల క్షత్రియ బిసి వర్గానికి చెందిన తిరుచానూరు మాజీ సర్పంచ్ సి ఆర్ రాజన్ కు టిడిపి చిత్తూరుఎమ్మెల్యే అభ్యర్థి రేసులో ఉన్నట్లు తెలుస్తుంది. అయితే ఇప్పటికే టిడిపి చిత్తూరు ఎమ్మెల్యే అభ్యర్థిని మాజీ సీఎం నారా చంద్రబాబు నాయుడుప్రకటించిన విషయం అందరికీ తెలిసిందే. చిత్తూరులో ఎక్కువగా బీసీ బడుగు బలహీన వర్గాలు ఐకమత్యంతో బిసి సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థులని గెలిపించుకోవడంలో బీసీలు వారికి వారే సాటి. పూతల పుట్టు నియోజకవర్గం ఎస్సీ రిజర్వేషన్.

పలమనేరు నియోజకవర్గంలో ఇప్పటికే వైసీపీ ఎమ్మెల్యే గా బిసి వర్గానికి చెందిన వెంకటేష్ కొనసాగుతున్నారు.

ఇక కుప్పం నియోజకవర్గానికి వస్తే బీసీలకు పెద్దపీట కుప్పం నియోజకవర్గం. ఈ నియోజకవర్గంలో ఎక్కువ మంది బీసీలు ఉన్నారని చెప్పక తప్పదు. అయితే మాజీ ముఖ్యమంత్రి కుప్పం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి నారా చంద్రబాబు నాయుడుకి ఇక్కడ ఎదురులేదనేది లేదనీ అందరూ చెప్పుకునేదే. అంతేకాకుండా కుప్పం నియోజకవర్గంలో పోటీ చేసిన రోజు నుంచి నేటి వరకు చంద్రబాబు నాయుడు ఎమ్మెల్యేగా అఖండ మెజార్టీతో గెలుపొందిన నేపథ్యం. అయితే ఈ పర్యాయం అందుకు విరుద్ధంగా జరుగుతోంది. ఒకపక్క మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మరోపక్క బీసీ బడుగు బలహీన వర్గాలైన బీసీ దిగ్గజాలు అధికార పార్టీఎమ్మెల్యే అభ్యర్థి రేసులో బీసీ వర్గానికి చెందిన భరత్ ను ఇప్పటికే అధికార పార్టీ పెద్దలు ప్రకటించారు. అయితే బిజెపి పార్టీ నుంచి బీసీ వర్గానికి చెందిన తులసీనాదం కాంగ్రెస్ పార్టీ నుంచిఎమ్మెల్యే అభ్యర్థి రేసులో రామచంద్రప్ప ఎల్ మురుగేష్ పలనిలు వారి వారి ప్రయత్నాలు చేస్తున్నారు.. ఏది ఏమైనా 2024 సార్వత్రిక ఎన్నికల్లో గత ఎన్నికల కంటే ఈ పర్యాయం బీసీ బడుగు బలహీన వర్గాలు రాజ్యాధికారం సాధించుకునే దిశగా అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది.

## పి. రామచంద్రప్ప



ఈయన కుప్పం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రేసులో ఉన్నారు. 1978లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా చేరాడు. 1988లో కడపల్లి పంచాయితీ ఉప సర్పంచ్ గా రెండు పర్యాయాలు ఎంపీటీసీగా పనిచేశాడు. 2006-10 వరకు రాష్ట్ర విద్యుత్ బోర్డ్ డైరెక్టర్గా 2010 -14 వరకు అబోర్డులో వైస్ చైర్మన్ గా పనిచే శాడు. అటు పెమట కాంగ్రెస్ పార్టీలో జిల్లా కార్యవర్గంలో అతనికి చోటు లభించింది. నాటి నుండి నేటి వరకు ప్రజా సమస్యలపై ఎన్నో పోరాటాలు చేస్తున్నాడు. కేంద్ర రాష్ట్ర స్థాయిలో జరుగుతున్న సభలు సమావేశాలకు పార్టీ అధిష్టాన ఆదేశాల మేరకు వెళుతున్నాడు. అలాగే పార్టీ బలోపేతానికి సైనికులు ఇలా పనిచేస్తున్నాడు. ప్రస్తుతం ఏపీ రాష్ట్రకాంగ్రెస్ పార్టీ పగ్గాలు పట్టిన వైయస్ షర్మిల మ్మ అడుగుజాడల్లో నడుస్తూ కాంగ్రెస్ పార్టీ తరఫున కుప్పం నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటిస్తారని ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నాడు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆదేశిస్తే వైసిపి టిడిపి జనసేన బిజెపి పార్టీలకు బీసీ నాయకుడుగా అతను గట్టి పోటీ ఇచ్చే అవకాశం కనిపిస్తోంది.

## బీసీల సత్తా ఏమిటో చూపిస్తా అంటున్నాడు



ఎల్ మురుగన్ 2003లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా చేరాడు. 2010లో శాంతిపురం మండల జనరల్ సెక్రెటరీగా 2013 వరకు పనిచేశాడు. 2013 -23 వరకు మండల అధ్యక్షుడిగా పనిచేస్తూ 2024లో నియోజకవర్గ ఓబీసీ చైర్మన్గా బాధ్యతలు చేపట్టాడు. 2014లో ఎంపీటీసీగా 2021లో జడ్పిటిసిగా పోటీ చేశాడు. ప్రస్తుతం కుప్పం నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రేసులో ఉన్నాడు.. పార్టీ అధిష్టానం ఆదేశిస్తే ఎమ్మెల్యే అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేసి వన్యకుల క్షత్రియ జాతికి న్యాయం అలాగే బీసీల సామాజిక ఆర్థిక రాజకీయ మనుగడ కోసం నిరంతరం పోరాడుతాడు.

## బీసీల ఐక్యత కోసం పోరాడుతున్నాడు

ఇతని పేరు షణ్ముగం. రజిక వర్గానికి చెందినవాడు. ప్రస్తుతం ఈయన రాష్ట్ర బీసీ సెల్ జనరల్ సెక్రెటరీ గా పని చేస్తున్నాడు. బీసీ లో ఐక్యత రావాలని కోరుకుంటు న్నాడు. ప్రతి బీసీ ఐకమత్యం గా ముందుకు రావాలి అని పిలుపునిస్తున్నాడు. అప్పుడే బీసీలు సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా నిలదొక్కుంటారు అంటు న్నాడు. ప్రస్తుతం డబ్బున్న వాడిదే రాజ్యం అన్న పదాన్ని బీసీలు తిరగరాయాలని కంఠ పదంతో నొక్కి చెబుతున్నాడు. బీసీల్లో ఐక్యత కొరవడిన వలనబయట వ్యక్తులు వచ్చి జిల్లాలో పెత్తనం చేసే పరిస్థితి ఏర్పడుతుందని బీసీ లందరూ ఐక్యమైతే తప్ప వారి మను కూడా అసాధ్యమని ఆ దిశగా బీసీలం దరూ ఒకటి కావాలని బీసీల సభలు సమావేశాలు జరిగిన పుడల్లా ఆయన నినాదాన్ని వినిపిస్తున్నాడు. జిల్లాలో బీసీ నాయకుల్లో ఓ వెలుగు వెలిగిన వ్యక్తి ఈయన.

## చిత్తూరు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం వస్తుంది అనుకున్నాడు... కాస్త మిస్సయింది



ఇతను పేరు సి ఆర్ రాజన్ . వన్నె కుల క్షత్రియ బిసి వర్గానికి చెందినవాడు. సీనియర్ టిడిపి నేత. ఇతను మొట్టమొదట తెలుగుదేశం పార్టీలో స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు హయాంలో 1983లో పార్టీలో చేరాడు. 1988లో తిరుపతి రూరల్ మండలం కో ఆప్షన్ మెంబర్గా ఎన్నికయ్యా డు. 1994 -99 వరకు అప్పటి నియోజకవర్గ అభివృద్ధి కమిటీ మెంబర్గా 2005లో జడ్పిటిసిగా 2006లో తిరుచానూరు పంచాయతీ సర్పంచ్ గా బాధ్యతలు చేపట్టాడు. 2014లో శ్రీకాళహస్తి నియోజకవర్గం నుంచి సమైక్యాంధ్ర లో పోటీ చేశాడు. 2019 నుంచి తెలుగుదేశం పార్టీలో క్రియాశీలక పాత్ర పోషిస్తూ తెలుగుదేశం పార్టీ అధిష్టానం తాను పార్టీ బలోపేతానికి చేస్తున్న కృషిని గుర్తించి చిత్తూరు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటిస్తారని ఎంతో ఆశతోఎదురు చూశాడు. అయితే కాస్త మిస్సయింది. అయితే తోటి స్నేహితులు నియోజకవర్గ ఓటర్ల అభిప్రాయాల మేరకు టిడిపికి అనుకూలంగా పనిచేయడం లేకుంటే వేరే మార్గం వెతుక్కోవడమా అనేది త్వరలో ప్రకటించే అవకాశం కనిపిస్తోంది.

## చిత్తూరు జిల్లాలో తిరుగులేని బీసీ నాయకుడు



ఇతని పేరు బుల్లెట్ సురేష్ .బీసీల అభ్యున్నతికి ఆయన చేస్తున్న కృషి అభినందనీయం. ఈయన చిత్తూరు జిల్లాలో కీలక బీసీ నాయకుడు. మొదట కాంగ్రెస్ పార్టీలో ఉండి అటు పిమ్మట టిడిపి పార్టీలో కొనసాగాడు. ప్రస్తుతం వైసీపీ పార్టీలో కీలక పాత్ర పోషిస్తున్నాడు. రాష్ట్రంలోని మొదలియార్నను ఓసీల జాబితా నుంచి బీసీ లో జాబితాలో చేర్చిన ఘనత ఆయనకే దక్కుతుంది. అంతేకాకుండా ప్రస్తుతం ఈయన మొదలియార్ రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ గా కొనసాగుతున్నాడు. బీసీ నాయకులలో చిత్తూరు జిల్లాలోని కాకుండా ప్రధానంగా చిత్తూరులోనే కీలకమైన నాయకుడు. పార్టీలకు అతీతంగా అందరి వాడిగా ఉంటూ బీసీల జాతి మనుగడకు వారిని సామాజిక ఆర్థిక రాజకీయంగా ఎదిగించేందుకు ఆయన చేస్తున్న కృషి నీ ప్రతి ఒక్కరు అభినందిస్తున్నారు. చిత్తూరు జిల్లాలోని ఓ పట్టు ఉన్న శక్తి యుక్తి ఉన్న ఏకైక బీసీ నాయకుడు.

## ఎన్ఎస్ తులసీనాదం



ఇతను 1996లో బిజెపి పార్టీలో కార్యకర్తగా చేరాడు. కుప్పం మండల కార్యదర్శిగా మూడు ఏళ్ళు ప్రధాన కార్యదర్శిగా మూడేళ్లు మండల అధ్యక్షుడిగా ఆరేళ్లపనిచేశాడు. అలాగే కుప్పం నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ గా 2009లో బిజెపి తరఫున కుప్పం ఎమ్మెల్యే అభ్యర్థిగా 2019లో కుప్పం ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీలో నిలబడ్డాడు. అంతేకాకుండా పార్టీ జిల్లా సెక్రెటరీగా జిల్లా ఉపాధ్యక్షుడిగా జిల్లా జనరల్ సెక్రటరీగా బాధ్యతలు చేపట్టాడు. గత ఉమ్మడి చిత్తూరు తిరుపతి జిల్లాల బిజెపి పార్టీ తరఫున జనరల్ సెక్రెటరీగా పనిచేశాడు. ప్రస్తుతం విభజన తర్వాత కూడా చిత్తూరు జిల్లా కుప్పం బిజెపి పార్టీ జనరల్ సెక్రెటరీగా పనిచేస్తున్నాడు. బీసీ వర్గంలో గాండ్ల కులానికి చెందిన ఇతను బీసీల ఐక్యత కోసం నిరంతరం సైనికులు పోరాడుతున్నాడు. తాను చేస్తున్న కష్టాన్ని గుర్తించి పార్టీ కుప్పం తో పాటు పలమనేరు నియోజకవర్గం ఇన్చార్జిగా నియమించడం విశేషం.



## లక్ష కుంకుమార్చన ప్రారంభం



చౌడేపల్లి, మేజర్‌న్యూస్: మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం దిగువపల్లిలో వేంచేసియున్న బోయకొండ గంగమ్మ దేవస్థానంలో ఆలయ చైర్మన్ నాగరాజ రెడ్డి ఆధ్వర్యములో నేడు మొదటిరోజు అత్యంత వైభవముగా లక్ష కుంకుమార్చన కార్యక్రమము ప్రారంభించబడినది. సదరు లక్ష కుంకుమార్చన కార్యక్రమములో ఉభయదారులుగా 65 మంది దంపతులు పాల్గొని వారి అభీష్టసిద్ది కొరకు పూజ చేసి అమ్మవారి కృపకు పాత్రులు అయినారు. అమ్మవారి దర్శనమునకు విచ్చేసిన ఉభయదారులకు మరియు భక్తాదులకు ఉచిత అన్నదానము చేయడము జరిగినది. వీరికి అమ్మవారి దర్శన భాగ్యం కల్పించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులు రాజేష్, బుడ్డమ్మ, దేవస్థాన కార్యనిర్వహణాధికారి చంద్రమౌళి, అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సైన్స్ దినోత్సవం



చౌడేపల్లి, మేజర్‌న్యూస్:జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చౌడేపల్లి యందు ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం ను నిర్వహించడం జరిగింది సి ఆర్ సి పరిధిలో జరిగిన ఈ సైన్స్ దినోత్సవం లో విద్యార్థులు తమ యొక్క నమూనాలను ప్రదర్శించడం జరిగింది ఈ నమూనాలను చూపరులకు ఆకట్టుకునేటట్టుగా నిజజీవితంలో అన్వయించుకునే విధంగా ఉన్నాయని మన జిల్లా ఏఎల్ఎస్ఓ అధికారి అజయ్ కుమార్ రెడ్డి తెలియజేశారు ఉత్తమ ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పి నాగరాజు రెడ్డి కేశవ రెడ్డి మరియు సి ఆర్ సి సెక్రెటరీ జగన్ మోహన్ రెడ్డి సైన్స్ ఉపాధ్యాయులు సుధాకర్ శివప్రసాద్ ,ఉమా శంకర్, ఆనంద్,పూర్ణిమ, ప్రతిమా, సుబ్రమణ్యం పాల్గొన్నారు.

## ఘనంగా విద్యార్థుల సైన్స్ ఫేర్

పుంగనూరు, మేజర్‌న్యూస్: జాతీయ సైన్స్ దినోత్సవాన్ని బుధవారం భాష్యం స్కూల్ నందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్డీవో సుప్రియను ఆహ్వానించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ రకాల ప్రయోగాలు చేశారు. విద్యార్థులకు వ్యాసరచన, వక్రుత్వ పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. ఆర్డీవో సుప్రియ మాట్లాడుతూ, మున్సిపాలిటీ మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో 139 ఉన్నాయన్నారు. విద్యార్థుల్లో సైన్స్ పట్ల అవగాహన కల్పించి వారి మేధో శక్తిని వెలికి తీసి శాయ విధానాలను అవలంబించేందుకు సైన్స్ ఫెయిర్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఏ సుబ్రహ్మణ్యం, జడ్ ఈవో లక్ష్మణరావు, విద్యార్థులు పాల్గొన్నారు.



# దర్జాలను కోల్పోతున్న దర్జీలు.. ఘనంగా దర్జీల దినోత్సవం



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** సమాజంలో సామాన్యుడు మొదలు అత్యున్నతస్థానం అలంకరించే అమాత్యులు, అధికారులు, సినీ కళాకారుల వరకు దర్జీ వృత్తిదారులతో సంబంధాలు ముడిపడి ఉంటాయి. కానీ వారి నుంచి దర్జీలు ఆర్జించగలిగేది ప్రశంసలు మాత్రమే. దర్జీలకు వయస్సు మళ్లిన తర్వాత బతుకు బరువు కావడంతోపాటు సానుభూతి మాత్రం మిగులుతుందన్న ఆవేదన వ్యక్తం అవుతుంది. ప్రభుత్వాలెన్ని మారినా ప్రోత్సాహకాలు లేకపోవడంతో దర్జీల జీవితాలు దర్జాకు దూరం అవుతున్నాయి. ప్రత్యేకించి ప్రస్తుతం ఫ్యాషన్ రంగం విస్తరించడం, అందుకు ధీటుగా రెడీమేడ్ షోరూంల ఏర్పాటుతో టైలర్స్ ఆర్థికాభివృద్ధికి దూరం అవుతున్నారు. ఏండ్ల తరబడి తమ హక్కుల కోసం, ప్రభుత్వ ఆదరణ కోసం ఆశగా ఎదురు చూస్తున్న టైలర్స్‌తో పాటు అదే వృత్తికి అనుబంధంగా ఉన్న కార్మికులు, మహిళలు నిరాశ చెందుతున్నారు. ప్రస్తుతం జిల్లాలో పది వేలకుపైగా స్త్రీ, పురుషులు, యువత టైలరింగ్‌నే నమ్ముకుని కుటుంబాలను నెట్టుకొస్తున్నారు.

**కార్పొరేట్ పోటీ..**

ఫ్యాషన్‌పై యువత మోజు..నేడు అన్ని వయస్సుల వారికి రెడీమేడ్ దుస్తులు అందుబాటులోకి వచ్చాయి. ఫ్యాషన్ రంగం విస్తరించింది. టీషర్ట్‌లు, జీన్స్ ప్యాంట్లు, షాట్‌లు రకరకాల దుస్తులు మార్కెట్‌లోకి వచ్చాయి. యువత ఆసక్తిని ఆదాయవనరులుగా మార్చుకునేందుకు పెద్ద బ్రాండెడ్ కంపెనీలు నగరాలతో పాటు చిన్నచిన్న పట్టణాలు, గ్రామాలకు సైతం ఇబ్బడిముబ్బడిగా వెలిశాయి. దీంతో సామాన్యుడు సైతం స్టైల్ పట్ల ఆకర్షితుడై రెడీమేడ్ వైపు మక్కువ చూపడంతో టైలరింగ్ షాపుల మెట్లు ఎక్కేవారు క్రమేణా తగ్గి పోతున్నట్టుగా పలువురు టైలర్స్ వెల్లడిస్తున్నా రు. అదేవిధంగా మహిళలు సైతం నేడు పంజాబీడ్రెస్, లెగిన్‌ప్యాంట్‌లు, మగవారితో సమానంగా జీన్స్, టీషర్ట్స్ వినియోగంపై ఏ మాత్రమూ వెనుకడుగు వేయకపోవడంతో అంతా రెడీమేడ్ ప్రపంచంగా మారుతోంది. దీంతో ఆరు నెలల పని ఉంటే, మరో ఆరు నెలలు పనిలేక ఖాళీగా ఉండాల్సిన పరిస్థితి ఉందని ఆవేదనవ్యక్తం చేస్తున్నారు. దీనికి తోడు దుస్తులు తయారీకు సంబంధించిన మెటీరియల్ ధరలు పెరుగుదలకు అడ్డూ అదుపులేకుండా పోయింది. ఈ కారణంగా కుట్టుకూలీ ఎక్కువ చేయాల్సిన దుస్థితి దర్జీ కళాకారులకు ఎదురైంది. టైలరింగ్ షాపులను కూడా వ్యాపార సంస్థల కింద పరిగణించి విద్యుత్తు చార్జీలు వసూలు చేస్తున్నారు.

ప్యాంట్, షర్టు జత కుట్టు కూలీ చెప్పుకునేందుకు రూ. 600 అయినా అవి తయారు చేసేందుకు రూ. 400లకు పైబడి ఖర్చు అవుతోంది. జత దుస్తులు ఇస్త్రీ చేయిస్తే రూ.22 తీసుకుంటు న్నట్టు చెబుతున్నారు. ఇక షాపు అద్దెలు, కరెంటు బిల్లులు చెల్లించి మిగిలేది కూలీ గిట్టుబాటే. రెక్కాడితేకాని డొక్కాడని దర్జీలు వృద్ధాప్యంలో కంటిచూపు కొరబడి అనారోగ్యా నికి గురవడం సహజం. దీంతో సంబంధం లేని వృత్తులైన ఆటోడ్రైవర్లు, వాచ్‌మె న్‌లుగా, పెయింటర్స్‌గా పనికి పోవాల్సిన పరిస్థితి ఉందని గోడు వెళ్లబోసుకుంటున్నారు. మహిళ లకు స్వయం ఉపాధి.. సామాన్య కుటుంబా లకు చెందిన మహిళలు ఎందరో ఆర్థిక ఇబ్బందులు తీర్చుకునేందుకు స్వయం ఉపాధిగా టైలరింగ్‌ను ఎంచుకుంటున్నారు. ఇంటి పనులు చక్కదిద్దుకొని ఆదాయవ నరులు పెంపొ దించుకునేందుకు గృహిణుల కు టైలరింగ్ దోహదపడుతోంది. టైలరింగ్‌ను చాలామంది మహిళలు స్వయం ఉపాధిగా మలుచుకుంటున్నారు. కుట్టు మిషను ఆవిర్భా వం ఇలా..167 ఏండ్ల క్రితం సూది దారం ఉపయోగించి చేతితో దుస్తులు కుట్టుకునే వారు. జర్మనికి చెందిన విలియమ్స్ హౌవే తన భార్య దుస్తులు కుట్టుకునేందుకు పడుతున్న అవస్థలు గమనించాడు. 1846లో తన దేశంలో 11 నెలలు ఎంతో కష్టపడి ఫిబ్రవరి 28వ తేదీన కుట్టుమిషన్‌ను కనిపెట్టారు. అప్పటినుంచి ప్రపంచ వ్యాప్తంగా కుట్టుమి షన్లు వినియోగంలోకి వచ్చాయి. అందువల్లనే ఫిబ్రవరి 28న ప్రపంచ వ్యాప్తంగా దర్జీల దినోత్సవం జరుపు కుంటారు. ఈ దర్జి దినోత్సవాన్ని పురస్కరిం చుకొని నేడు పట్టణం లోని గాంధీ వీది లో దర్జిలు అందరూ కలసి దర్జి దినోత్సవాన్ని ఘనం గా జరుపుకున్నారు. ఈ కార్యక్రమం లో దర్జి సంఘ అధ్యక్షులు హైదర్,కార్యదర్శి రమేష్, లక్ష్మిపతి, సుప్రిం టైలర్స్, సురు లేడీస్ టైలర్స్, నాగ లేడిస్ టైలర్స్ మిగతా సభ్యులు పాల్గొన్నారు.

# భారతదేశం గర్వించదగ్గ శాస్త్రవేత్త సీవి రామన్..

### - విజయం విద్యా సంస్థల అకడమిక్ డైరెక్టర్ శైలజా మూర్తి



**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** ప్రముఖ శాస్త్రవేత్త సి ఆర్ రామన్ నేటి విద్యార్థులకు ఆదర్శప్రాయమని విజయం విద్యా సంస్థల అకడమిక్ డైరెక్టర్ శైలజా మూర్తి పేర్కొన్నారు. బుదవారం నగరం లోని స్థానిక సుందర రాజపురం నందు గల విజయం సి.బి.యస్.ఇ పాఠశాలలో భారతీయ శాస్త్రవేత్త డా.సి.వి.రామన్ జన్మదినాన్ని పురస్కరించుకుని విజ్ఞానశాస్త్ర ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని వివిధశా సాంకేతిక నమూనాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యా రు. ఇందులో భాగంగా విద్యార్థులు తయారు చేసిన రామన్ ఎఫెక్ట్, హలో గ్రామ్, హీమోడయాలసిస్, మానవ రోబో, గాలిమరవిద్యుత్, పాయిన్చే -రైజేషన్, వర్షపునీటి సంరక్షణ, సూక్ష్మనీటి పారుదల, సౌరవిద్యుత్ వినియోగం మొదలగువాటిని పరిశీలించారు. అనంతరం అకడమిక్ డైరెక్టర్ శైలజా మూర్తి మాట్లాడుతూ భారతదేశం గర్వించ దగ్గ శాస్త్రవేత్త సి.వి. రామన్ అని ఆయన భావితరాలకు ఆదర్శప్రాయుడు కనుక విద్యార్థులందరూ ఆయనను స్ఫూర్తితో గొప్ప వైజ్ఞానిక ఆవిష్క రణలకు మూలం కావాలని సందేశం ఇచ్చారు. ఈ కార్యక్ర మంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కౌసల్య, ఉపాధ్యాయు , విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారన్నారు.

## ఘనంగా సైన్స్ దినోత్సవ వేడుకలు



కుప్పం, మేజర్‌న్యూస్: కుప్పం పట్టణంలోని గుడిపల్లి రోడ్డులో ఉన్నటువంటి నారాయణ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చిత్తూరు జిల్లా నారాయణ పాఠశాల డీజీఎం కొండలరావు, ఏజీఎం పణి కుమార్, ఆర్ ఐ ప్రసాద్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సైన్స్ దినోత్సవ వేడుకలలో పాల్గొని గెలుపొందిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ విజయ్ కుమార్, ఈ కిడ్స్ కోఆర్డినేటర్ రేవతి, హై స్కూల్ కోఆర్డినేటర్ షఫీ, ఈ ఛాన్స్ కోఆర్డినేటర్ జ్యోతి, కాలేజ్ ఏజీఎం బాలకృష్ణ ఆధ్వర్యంలో విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఏ.వో నరేష్, హై స్కూల్ వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మణ్, ఏడి ప్రదీప్, ఈ చాంప్స్ వైస్ ప్రిన్సిపాల్ గుణసుందరి, ఈ కిడ్స్ వైస్ ప్రిన్సిపాల్ కార్తిక విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### రామిరెడ్డిపాలెం నుండి కాంచిపురం వరకు

# జొన్నదంటు పన్ని కట్టే బ్రతుకులు



**వరదయ్యపాలెం, మేజర్‌న్యూస్:** మండలంలోని కాంబాకం పంచాయతీకి చెందిన రామిరెడ్డి పాలెంలో కొన్ని దూదేకుల సామాజిక వర్గంకు చెందిన కుటుంబాలు నివసిస్తుంది.వీరు జొన్న పంట పండే ప్రాంతాలకు వెళ్లి,జొన్న దంటు(చొప్ప) ను కొనుగోలు చేసుకోచ్చి, భద్రపరచుకుని, వాటితో చేనేతలోని మేలు రకాలు ఐన కాంచిపురం పట్టు,వెండ జరీ, బంగారు జరీ చీరలు తయారు చేయు, నేతలో అతి ముఖ్యమైన "పన్ని"(రీడ్)అనే పనిముట్టు ను తయారు చేసి జీవనం సాగిస్తున్నారు.ఇది మన రాష్ట్రము ఓ రెండు-మూడు చోట్ల మాత్రమే జరుగుతుందని వారు తెలిపారు. ఒకప్పుడు మండలంలోనే 990 పైగా మగ్గములు ఉండేవని,ఇప్పుడు 147 కు చేరిందని,అందులో అనేకమంది ఇనుప పన్ని వాడడం వలన తమకు స్థానికంగా పని లేకుండా పోయిందని తెలిపారు.ప్రస్తుతం తమిళనాడు రాష్ట్రము లోని కాంచిపురం నుండి కొందరి మాస్టర్ వీవర్స్ సహాయంతో,ఈ పని కల్పిస్తూ,ఉపాధినిస్తున్నారని వారు తెలిపారు.ఆంధ్రప్రదేశ్ లో కుడా తమకు ఉపాధి ఇచ్చే అవకాశం ఉన్నప్పటికి,తమను పట్టించుకునే వారు లేరని వారు ఆవేదన చెందారు.జొన్న దంటు ను 3మిల్లి మీటర్లు వెడల్పు,4అంగుళాలు ఎత్తు తో ఒక ముక్కను పదునుగా చేసుకుని,2200 ముక్కలను ఒకటి పక్కన మరొకటి పెర్చుకుంటూ,వాటిని ఒకే విధానంలో అమర్చు కుంటూ వెళితే రెండు రోజులకు అదేపనిగా పంచెస్తే ఒక "జొన్న పన్ని" సిద్ధమవుతుందని అన్నారు.తమలో కొందరికి గతంలో చేనేతల మాదిరిగా సంక్షేమ పథకాలు అందించే వారని ఇప్పుడు,నేతన్న నేస్తం లాంటి పథకాలు తమకు అందలేదని అన్నారు.కొంతమందికి ఆధార్ లో సరైన పుట్టినరోజులు లేక వయసు ఉన్న, ఆధార్‌లో మార్పులకు స్కూల్ సర్టిఫికెట్ లు లేక ఇబ్బంది పడుతున్నామని,దాని ద్వారా సంక్షేమ పథకాలు కోల్పోయామని కొందరు తెలిపారు.మాలాంటి వారిని కుడా ప్రభుత్వఅధికారులు, ప్రజా ప్రతినిధులు పట్టించుకోవాలని వారు అభిప్రాయపడ్డారు.గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలంకు పరిస్థితి వివరించినప్పటికి,పత్రికల్లో వార్తలు రావడం తప్ప,తమకు ఒరిగింది ఏమి లేదని "పన్ని కట్టు" కార్మికులు అన్నారు.

## అందరికీ రక్షణగా జగనన్న ఆరోగ్య సురక్ష

### మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్



**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం మున్సిపల్ పరిధిలోనీ 16, 17 వార్డులకు సంబంధించి సచివాలయం 2 లో ఆరోగ్య సురక్ష కార్యక్రమంను బుధవారం నిర్వచించారు. " జగనన్న ఆరోగ్య సురక్ష " కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్ పాల్గోన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఈ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం వైద్య పరీక్షలు,చికిత్స పూర్తిగా ఉచితమని తెలిపారు. ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా అందరికీ మొదట ఇంటింటికి వెళ్లి వైద్య సిబ్బంది ప్రతి ఒక్కరికి వైద్య పరీక్షలు నిర్వహి స్తారని, కుప్పం పట్టణం ప్రజలు ఇలాంటి మంచి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని ఆరోగ్య వంతులుగా ఉండాలని కోరారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్యాన్ని రక్షించేందుకు వీలుగా సురక్ష కార్యక్రమం చేపట్టారు అని అన్నారు. ప్రజలు సౌకర్యాలను వినియోగించుకోవాలని కోరారు. రోగులను పర్యవేక్షించేందుకు స్పెష లిస్ట్ డాక్టర్‌లు ఉన్నారని ఆయన చెప్పారు.

## పారిశుద్ధ్య పనులను తనిఖీ చేసిన

### కమిషనర్ డా. జె అరుణ



**చిత్తూరు సిటీ, మేజర్‌న్యూస్:** నగరంలో జరుగు తున్న పారిశుద్ధ్య పనులను కమిషనర్ డా. జె అ రుణ బుధవారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ చే శారు. కమిషనర్ 31, 32 వార్డు సచివాలయాల పరిధిలో గురుబేకరీ వీధి, వినాయక గుడి వీధి, ఆర్కాడు వీధి, గంగా క్రాస్, కావేరీ క్రాస్, ఎ, బీ క్రాస్ వీధుల్లో పర్యటించి పారిశుద్ధ్య పనులు జరు గుతున్న తీరును పరిశీలించారు. పారి శుద్ధ్య కార్మికుల హాజరు నమోదు, హా జరు రిజిస్టర్ లను తనిఖీ చేశారు. కార్మికులతో మాట్లాడారు. సందర్భంగా కమిషనర్ మాట్లా డుతూ... క్షేత్రస్థా యి లో వ్యర్థాలను తడి పొడిగా సేకరిం చా లన్నారు. వ్యర్థాలను సగ్రిగేషన్ చేయ డంపై పారిశుధ్య కార్మికులతో పాటు, గృహస్థులకు అవగాహన కల్పించడం ద్వారా తడి, పొడి వ్యర్థాల సేకరణ మెరుగ్గా చేపట్టాలన్నారు. వ్యర్థాలను క్షేత్రస్థాయిలోనే సులభంగా వేరు చేసేలా కార్మికులు అవగాహన పెంచుకో వాలన్నారు.వార్డు స్థాయిలో ట్రేడ్ లైసెన్స్ వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని, పారిశుద్ధ్య పనులు పక్కాగా పర్యవేక్షించాలని వార్డు పారిశుద్ధ్య పర్యావరణ కార్యదర్శులను ఆదేశించారు. శానిటరీ ఇన్స్పెక్టర్ చిన్నయ్య, వార్డు కార్యదర్శులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించాలి

### జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** ఎన్నికలకు సంబం ధించి ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు నియమాలని అనుసరించాలని, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేలా అందరూ సహకరించాలని, ఎన్నికల మెటీరియల్ నియోజకవర్గ కేంద్రాలలోని ఎంపిక చేసిన కేంద్రాల నుంచి విడుదల చేయడం జరుగుతుందని జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు అన్నారు.బుధవారం జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో రాజకీయ పార్టీల ప్రతి నిధుల సమావేశం కలెక్టరేట్లోని జాయింట్ కలెక్టర్ స మావేశ మందిరంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికలకు సంబం ధించి ఓటర్లు నమోదు ప్రక్రియ మార్పులు చేర్పులు జరుగుతున్నాయని నామినేషన్ల పర్వం ప్రారంభం అయ్యే వారం రోజుల ముందు వరకు నమోదు ప్రక్రి య జరుగుతుందని అన్నారు. ఎన్నికల కమిషన్ షె డ్యూల్ ప్రకటించిన తర్వాత కమిషన్ ఆదేశాల మేరకు పని చేయాల్సి ఉంటుందని ఎటువంటి సమస్య లేకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహిం చుకునేలా అందరూ సహకరించాలని అన్నారు. ఓటర్ల జాబితాలకు సంబంధించి పలు పత్రికలలో వచ్చిన వార్తలకు ప్రతిస్పందించి విచారణ పూర్తి చేయడం జరిగిందని అన్నారు. క్లైయిమ్స్ ఏవైనా ఉంటే పరి ష్కారం చేస్తామని తెలిపారు. ఎన్నికల మెటీరియల్స్ సం బంధించి నియోజకవర్గ కేంద్రాల నుంచి పంపిణీ చేయ బడుతుందని పుంగనూరులోని బిఆర్ గవర్నమెంట్ జూనియర్ కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల న గిరి, గంగాధర నెల్లూరులోని జిల్లా పరిషత్ హై స్కూల్, పూతలపట్టు నియోజకవర్గానికి సంబంధించి శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాల నుంచి, పలమ నేరుకు సంబంధించి శ్రీ వర్ర చెన్నారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుంచి, కుప్పం నియోజకవర్గానికి సంబంధించి ఎంఎస్ గవర్నమెంట్ జూనియర్ కళాశాల నుంచి ఎన్నికల సామాగ్రిని పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. ఎన్నికల కౌంటింగ్ కు సంబంధించి చిత్తూరు లోని రెండు కళాశాలలను ప్రతినిధులకు తెలపగా ప్రతినిధులు అందరూ శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాలను కౌంటింగ్ కేంద్రంగా ఎంపిక చేయాలని ఏకగ్రీవంగా నిర్ణయించారు. ఎన్నికల సామాగ్రి ఇవ్వడం, బ్యాలెట్ బాక్సులు తీసుకోవడంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా సహకరించాలని రాజకీయ పార్టీల ప్రతినిధులకు తెలిపారు. డిఆర్ఓ పుల్లయ్య, బిజెపి నుంచి అట్లూరి శ్రీనివాసులు, కాంగ్రెస్ పార్టీ నుంచి ప్రతినిధిగా పరదేశి, ,ైయస్‌ఆర్సీపీ నుంచి ఉదయ్ కుమార్, టిడిపి నుంచి సురేంద్ర కుమార్‌లు పాల్గొన్నారు.

## పాతాళ వినాయక స్వామి వారి ఆలయంలో నాగ సర్పం ప్రత్యక్షం



**ఐరాల, మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లా పూతలపట్టు నియో జకవర్గం ఐరాల మండలం పరిధిలోని స్వయంభుగా వెల సిన శ్రీ పాతాళ వినాయక స్వామి వారి ఆలయంలోకి మంగళవారం రాత్రి నాగ సర్పం ప్రత్యక్షమై ప్రవేశించడం చేత భక్తులు భయాందోళనకు గురై నట్లు స్థానికులు తెలి పారు.స్వయంభూ శ్రీపాతాళ వినాయకస్వామి వారి దేవ స్థానం దేవాదాయ ధర్మాదాయ శాఖా ఆధ్వర్యంలో దాత ల సహకారంతో అభివృద్ధి చెందుతుంది. ప్రతి రోజు ఆల యానికి చుట్టు పక్కల ఉన్నగ్రామల ప్రజలే కాకుండా కాణి పాకం స్వయంభూ శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి సం దర్శనార్థం తరలి వచ్చే భక్తులు నేషనల్ హైవే సమీపంలో ఉన్నందున నిత్యం పూజలు చేయడం అనువాయితిగా మారింది. అయితే మంగళవారం రాత్రి పాతాళ వినాయక స్వామి ఆలయంలో నాగ సర్పం ప్రవేశించి హల్చల్ చేయం చేత స్థానికులతో పాటు పలువురు భక్తులు భయాందోళనకు గురైనట్లు తెలిస్తోంది. కావున దేవస్థానం అధికార్లు పా ములు నివారణ చర్యలు తీసుకోవాలని భక్తులు, కోరుతున్నారు.

## పోటీతత్వంతోనే మేధో వికాసం

### జిల్లా విద్యాశాఖ అధికారి

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:**

విద్యార్థులు పోటీ తత్వాన్ని అలవర్చుకుంటే తద్వారా మేధావి కోసం వృద్ధి చెందుతుందని చిత్తూరు జిల్లా విద్యాశాఖ అధికారి దేవ రాజులు అన్నారు. జాతీయ వైజ్ఞానిక దినోత్సవం పురస్కరించుకుని బుధవారం వెదురుకుప్పం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న సైన్స్ మేళాను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో మాట్లాడుతూ పోటీ తత్వంతో మేధావి కాసానికి దోహదం చేస్తుందని ,అప్పుడే కొత్త ఆవిష్కరణలు సాధ్యమవుతాయన్నారు. పరిశోధనలతోనే వైజ్ఞానిక ప్రగతి మెరుగుపడుతుందని, పరిశోధనలపై విద్యార్థులకు ఆసక్తి పెంచడం ఉపాధ్యాయుల కర్తవ్యం అని తెలియజేశారు. ఈ సందర్భంగా వెదురుకుప్పం హైస్కూల్ విద్యార్థులను మరియు ఉపాధ్యాయులను ఇన్స్పైర్ నందు రాష్ట్రస్థాయికి ఎంపికలి అవడం లిఇ ఎన్ డి పి నందు జిల్లా స్థాయిలో తృతీయ ఉత్తమ ప్రాజెక్టుగా ఎంపిక కావడంపైలి ఆయన సంతోషాన్ని వ్యక్తం చేశారులిప్రధానో పాధ్యాయులు శ్రీనివాసులు ను, మండల విద్యాశాఖ అధికారి మహేశ్వర రావు ను అభినందించారు. ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు డిఇఓ అభినందనలు తెలిపారు.

## ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం




**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని శ్రీనివాస ఆడిటోరియంలో ఇండోజినస్ టెక్నాలజీస్ ఫర్ వికసిత భారత్' అనే అంశాన్ని కేంద్ర బిందువుగా చేసుకుని బుధవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎస్వీయూ ఉపకులపతి ఆచార్య వి.శ్రీకాంత్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన మాట్లాడారు. స్వామినాథన్ మేదస్సులో నుండి ఉధ్భవించిన గ్రీన్ రెవల్యూషన్ మనం మర్చిపోకూడదన్నారు. సర్ సి.వి.రామన్ జ్ఞాపకార్థం జరుపుకునే జాతీయ సైన్స్ దినోత్సవం, ఆ సందర్భంగా చేయవలసిన సైన్స్ ప్రతిజ్ఞను గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న వికసిత భారత్‌లో భాగంగా సైన్స్ను అనుసరిం చాల్సిన ఆవశ్యకతను తెలియజేశారు. ఉన్నది ఉన్నట్లు చూడమని సైన్స్ చెబుతుందని, మనసులోవున్నది జరుగుతుందని మన వైదిక విజ్ఞానం చెబుతోందన్నారు. సైన్స్ ఎప్పుడూ పూర్తి చక్రం మాదిరిగా గుండ్రంగా తిరుగుతుందని చెప్పారు. నేను భారతీయుడిగా ఈ దేశానికి ఏదో ఒక మంచి ప్రతిఫలాన్ని అందించాలన్న తపనతో ముందుకు సాగాలని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. ఎస్వీయు రిజిస్ట్రార్ ఆచార్య మహమ్మద్ హుస్సేన్ మాట్లాడుతూ రామన్ ఎఫెక్ట్ విజయవంతమైన శుభసందర్భంలో మనం ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న నేషనల్ సైన్స్ డే జరుపుకుం టున్నామన్నారు. నేడు 150 రూపాయల వ్యయంతో మైక్రోస్కోప్ అందుబాటులో వుందంటే అది రామన్ మేధస్సు ఫలితమేన్నారు. విశ్రాంత ఇండియన్ కౌన్సిల్ ఫర్ అగ్రికల్చర్ రీసర్చ్ డైరెక్టర్, యస్వీయూ పూర్వ విద్యార్థిడా? వి.రాజగోపాల్ 'ఇండోజీనస్ టెక్నాలజీస్ ఫర్ వికసిత్ భారత్' అనే అంశంపై మాట్లాడారు. భారతదేశాన్ని ప్రగతి పథంలో నడిపేందుకు ఎందరో శాస్త్రవేత్తలు అహర్నిశలు కృషి చేశారని, వారిలో భారతరత్న డాక్టర్ యం. యస్.స్వామినాథన్ ను మనం ఎప్పటికీ గుర్తుంచుకోవాలని, వారిని నేరుగా చూసి, ఉపన్యాసం వినే అవకాశం తనకు వచ్చిందన్నారు. భారత దేశంలో 46 అవార్డులు వారిని వరించాయని, శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్ అందించిందని గుర్తు చేశారు.



ఆహార ధాన్యాలను ఉత్పత్తి చేయడం ఎంత అవసరమో, ఆహారాన్ని వృర్థం చేయడం అంత అనర్థమని చెప్పారు. ఈ కార్యక్రమానికి సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య తులసి రామకృష్ణారెడ్డి అధ్యక్షత వహించి విద్య, వైద్యం, అంతరిక్ష పరిశోధన రంగాల్లో భారతదేశం సాధిస్తున్న ప్రగతిని వివరించారు. ఈ సదస్సుకు ఆచార్య కిశోర్ సమన్వయకర్తగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆచార్యులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీని గెలిపించండి



**చిత్తూరు అర్బన్ మేజర్ న్యూస్.** పేద మధ్య తరగతి ప్రజానీకం అభివృద్ధి కొరకు విశేష కృషి చేస్తున్న బి జే పి ప్రభుత్వాన్ని గెలిపించాలని బి జే పి స్టేట్ ఎలక్షన్ మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు కొల్లా చిట్టి బాబు ఎలుపునిచ్చారు. బుధవారం నగరం లోని స్థానిక సంత పేట నందు మండల అధ్యక్షులు రామభద్ర ఆధ్వర్యంలో ప్రజాపోరు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికిముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర ఎన్నికల కమిటీ సభ్యులు కొల్లా చిట్టిబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ పేద మధ్యతరగతి కుటుంబాల అభ్యున్నతి కోసంరీబ్ కళ్యాణ్ అన్న యోజన, ప్రధానమంత్రి ఆవాస్ యోజన, ఆయుష్మాన్ భారత్, రైతు సమ్మాన్ నిధి, చిన్నపిల్లలకు పోషణ్ అభియాన్, పాఠశాల పిల్లల కొరకు సర్వ శిక్ష అభియాన్ , ఉపాధి హామీ పథకము, ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వారి సంక్షేమానికి అనేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతోందని, కానీ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తూ అభివృద్ధికి దూరమైందని ఎన్నికల ముందు మాట ఇచ్చిన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి జాబ్ క్యాలెండర్ విడుదల చేయలేదు ఇసుక మాఫియా , మైనింగ్ మాఫియా , మద్యం మాఫియా, భూ కబ్జాలు , దళితులపై దాడులు ఇలాంటి అనేక ప్రజా వ్యతిరేక విధానాలను పాటిస్తున్న ఈ ప్రభుత్వాన్ని వెంటనే ఇంటికి సాగనంపాలని, 2024 లో జరగబోవు అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపిని గెలిపించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాపోరు కన్వీనర్ సి . బాబు, జిల్లా ఉపాధ్యక్షులు బ్రహ్మానంద రెడ్డి, కో కన్వీనర్ కరుణాకర్ సిద్దు, సీనియర్ నాయకులు తోటపాళ్యం వెంకటేష్ , మైనార్టీ మోర్చా రెడ్డి మస్తాన్, స్థానిక ప్రజా నాయకులు కుమారస్వామి భువనేశ్వరి, ఇతర బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# బలిజల ఐక్యతతో అభివృద్ధి సాధిద్దాం

## ఆత్మీయ సమావేశాన్ని విజయవంతం చేయండి : డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ పిలుపు



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** ...బలిజల అభివృద్ధి లక్ష్యంగా ఈ నెల 1తేదిన పాత తిరుచానూరు రోడ్డులోని ఎస్ ఆర్ కన్వెన్షన్ హాలులో ఉదయం 10:30 గంటలకు నిర్వహించే బాలిజల ఆత్మీయ సమావేశానికి బలిజ సోదరులందరూ పాల్గొని జయప్రదం చేయాలని డిప్యూటీ మేయర్ ముద్రనారాయణ, బలిజ జేఏసీ కన్వీనర్ నీలం బాలాజీ పిలుపునిచ్చారు. బుధవారం ప్రెస్ క్లబ్ లో ఏర్పడిన విలేకరుల సమావేశంలో బలిజ సంఘం నేతలతో కలిసి వారు మాట్లాడారు. గత 40 సంవత్సరాలుగా అనేక పార్టీ బలిజలను వినియోగించుకొని విస్మరించారే తప్ప వాళ్ల సంక్షేమానికి కృషి చేయలేదన్నారు. అయితే బలిజలు ఐక్యతతో చిరకాల కాంక్షగా నిలిచిన బలిజ భవనం కోసం ఇటీవల తిరుపతిలో ఎకరా 50 సెంట్లు సాధించుకోగలిగామని తెలిపారు. ఆ భవన స్థలంలో బలిజలంతా ఐక్యతతో ప్రహరీని నిర్మించుకోగలిగామన్నారు. ఇటీవల కాపు కార్పొరేషన్ చైర్మన్ భవన స్థలాన్ని పరిశీలించి భావన నిర్మాణం కోసం 2 కోట్ల రూపాయలు మంజూరు ప్రకటించడం సంతోషకరమన్నారు. రానున్న ఎన్నికల నేపథ్యంలో మన అభివృద్ధిని ఎదుగుదలను కాంచించే నాయకులకు అండగా నిలిచి తద్వారా బలిజల ఆకాంక్షలు నెరవేర్చుకుని అభివృద్ధి పథంలో పయనించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ మేరకు నిర్వహించే ఆత్మీయ సమావేశానికి బలిజ సోదరులందరూ పాల్గొని తమ సూచనలు సలహాలు అందించి సమగ్రంగా వెచ్చించి భవిష్యత్తు నిర్ణయాలు తీసుకొనినున్నట్లు తెలియజేశారు. ఇందులో బలిజలందరూ భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు పొన్నాల చంద్ర, దూది కుమారి, టౌన్ బ్యాంక్ డైరెక్టర్లు అనిల్ రాయల్, వెంకటేష్ రాయల్, టౌన్ బ్యాంక్ వైస్ చైర్మన్ చిన్న ముని, మద్దాలి శేఖర్ రాయల్, దొరై రాజు, సురేష్ రాయల్, డిష్ చంద్ర, బాలిశెట్టి కిషోర్, తిరుమల బలిజ నేతలు బెల్లం రమేష్ రాయల్, సురేష్ పాల్గొన్నారు.

# చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి ఘనస్వాగతం



**తిరుపతి మంగళం మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమం బుధవారం మంగళంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగాచెవిరెడ్డి మోహిత్ రెడ్డికి స్థానిక ప్రజలుఘనంగా స్వాగతం పలికి గజ మాలలతో సత్కరించి, హారతులు పట్టి, పూల వర్షం మంగళం, బీటీఆర్ కాలనీ, సప్తగిరి కాలనీ పంచాయతీ ప్రజలు, పార్టీ శ్రేణులు కురిపించారు.జెండా ఆవిష్కరణతో పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహం ను చెవిరెడ్డి మోహిత్ రెడ్డి నింపారు.గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా సీఎం జగనన్న ప్రజల కోసం అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేశారన్నారు. ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించా రు.పం చాయతీలలో చేసిన అభివృద్ధిని తెలియజేశారు.. కళ్ళ ముందు జరిగిన అభివృద్ధిని చూడాలన్నారు.ప్రజలకు ప్రభుత్వ పరంగా కాకుండా ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి వ్యక్తిగతంగా సాయం చేస్తూ భరోసా కల్పించారు. కరోనా కాలంలో రెండు కోవిడ్ సెంటర్ లు ఏర్పాటు చేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించారని గుర్తు చేశారు. నియోజకవర్గ ప్రజలకు నిత్యావసరాలు అందించి ఆత్మీయతను చాటుకున్నారు. రూ.30 వేల విలువ చేసే పెళ్లి కానుకలు అందజేస్తూ కుటుంబ సభ్యుడిగా వ్యవహరిస్తున్నారు. యువతకు క్రీడా పోటీలు నిర్వహిస్తూ.. జాబ్ మేళాలు నిర్వహిస్తూ ప్రోత్సహిస్తున్నారని తెలియజేశారు. మౌలిక వసతులు కూడా లేని మంగళం, బీటీఆర్ కాలనీ, మంగళం, సప్తగిరి కాలనీలలో అత్యాధునికంగా తీర్చిదిద్దిన ఘనత ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి మాత్రమే దక్కుతుందన్నారు..మంగళంపంచాయతీలో రూ. 4.73 కోట్లు నిధులతో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు.. రూ.28.21 కోట్ల సంక్షేమ నిధులు 6,637 మంది లబ్ధిదారులకు పంపిణీ జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ విడుదల మాధవ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు నారాయణ రెడ్డి, హరికృష్ణ, రజాక్, సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## కాణిపాకంలో వైభవంగా సంకట హర గణపతి వ్రతం



.ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు,స్థానికులు పాల్గొని పూజలు నిర్వహించుకున్నారన్నారు. . ఒక్కటికెట్ ధర 350 రూపాయలు ఒక్కటికెట్‌కు ఒకరు అనుమతి అని వారు స్పష్టంచేశారు. సంకటహర చతుర్థి ప్రతి నెల పూర్ణమి తరువాత వచ్చే చవితి రోజున భక్తులు సౌకర్యార్థం సంకట హర గణపతి వ్రతం నిర్వహించడం అను వాయితిగా మారింది. అందులో 1.సంకట అనగా కష్టములు, 2.హర అనగా నసింప చేయున ది, 3. చతుర్థి అనగా, 4 వ తిథి విఘ్నములకు అధిపతి అయిన గణపతికి ప్రీతీకారమైన తిథి కావున పర్వదినాన్ని పురస్కరించుకొని విద్య, ఉద్యోగం, వ్యాపారం,వివాహం,ఆరోగ్యం తదితర విషయాలలో కల్గునటువంటి ఒడిదుడుకులను అధికమించటకు ఈసంకట హర గణపతి చతుర్థి వ్రతము ను పురాణంలో మహర్షులు తెలియజేసియున్నారని వారు తెలిపారు. అటువంటి ఈవ్రతమును వినాయక డే స్వయంగా వెలిసిన కాణిపాకం స్వయంభూ శ్రీవరసిద్ది వినాయక స్వామి వారి సన్నిధిలో చేసుకొంటే విద్యార్థులకు విద్య, ధనార్థులకు ధనము, పుత్రార్థులకు పుత్రులు, మోక్షాదులకు మోక్షము,వ్యాపారిస్టులకు వ్యాపారము, ఉద్యోగ సమస్య ఉద్యోగం వంటి రెట్టింపు ఫలితములు కల్గును.కాబట్టి యావన్మాది భకాదులందురూ కాణిపాకం స్వయంభూ శ్రీవరసిద్ది వినాయక స్వామివారి సన్ని ధినందు ఆస్థాన మండపంలో నిర్వహించిన సంకట హర చతుర్థి పర్వదిన్నాన్ని పురస్కరించుకొని సంకట హర గణపతి వ్రతం పూజా కార్యక్రమంలో పలువు భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగల్గిరని ఆలయ ట్రస్టు బోర్డు ఛైర్మెన్ ఎ. మోహన్ రెడ్డి, ఆలయ ఈవో ఎ. వెంకటేశులు తెలిపారు



# అనేక సవాళ్లు ఎదురైన కూడా మార్కెట్ యార్డు పూర్తి చేశాం..



**సోమల,మేజర్ న్యూస్:** అనేక సవాళ్లు ఎదురైన కూడా మార్కెట్ యార్డు పూర్తి చేశామని రాష్ట్ర అటవీ,విద్యుత్,గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు.బుధవారం మండలంలోని పొదలగుంటపల్లె,81 చిన్న ఉప్పరపల్లె, పేటూరు,సోమల,నెల్లిమంద,కందూరు,కామిరెడ్డిగారిపల్లె,వల్లిగట్ల పంచాయతీలలో సర్పంచులు జయరాం,శీలం సిద్దులమ్మ,విమల,రాజేశ్వరి,చంద్రకళ,మసూద్,శ్రీదేవి,సౌజన్య ఆధ్వర్యంలో దాదాపు రూ. 20 కోట్లతో పలు మినరల్ వాటర్ ఆర్వో ప్లాంట్లు,సబ్ స్టేషన్లు,బస్ స్టేషన్,గ్రామ సచివాలయాలు,సోమల మార్కెట్ యార్డు,షాదీమహాల్,వైఎస్ఆర్ హెల్త్ క్లీనిక్ భవనాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి వైఎస్సార్ సీపీ పాలనలో లబ్ది చేకూర్చడం జరిగిందన్నారు.అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలన సాగిస్తున్నారని తెలిపారు.సోమల మార్కెట్ కమిటీ చైర్మన్ అరుణ నాగేశ్వరరావు అధ్వర్యంలో నూతన మార్కెట్ యార్డు ప్రారంభోత్సవం చేసిన ఆయన యార్డు ప్రారంభం చేయడం చాలా సంతోషంగా ఉందని వెల్లడించారు.కలికిరి, పలమనేరు, మార్కెట్లకు వెళ్లే పని లేకుండా ఇక్కడే రైతులు వ్యాపారం చేసుకోవచ్చన్నారు.టమోట,మామిడీ వ్యాపారం సజావుగా సాగేలా చర్యలు తీసుకుంటామన్నారు.కచ్చితంగా మార్కెట్ యార్డు అభివృద్ధికి మరింత కృషి చేస్తానని హామీ ఇచ్చారు.మన గ్రామాలు,మండలాల అభివృద్ధికి చేయూత నిస్తున్న జగన్మోహన్ రెడ్డికి మనమందరం అండగా నిలవాలని కోరారు.మండల పర్యటనలో భాగంగా పొదలగుంటపల్లె మాజీ ఎంపీటీసీ రంగనాయకులు కూమారుడికి ఈ మధ్య వివాహం జరగడంతో వారి ఇంటికి వెళ్లి నూతన వధూవరులను ఆశీర్వదించారు.అనంతరం నంజంపేట సర్పంచ్ వెం కటరెడ్డి గత కొన్ని రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొంది ఇంటి వద్ద ఉన్నారు.ఆయనను పరామర్శించి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. .కార్యక్రమంలో సోమల సింగిల్ విండో చైర్మన్ డాక్టర్ వెంకటేశ్వరరావు,చిత్తూరు పార్లమెంట్ సభ్యులు రెడ్డప్ప,మాజీ జెట్పీ వైస్ చైర్మన్ పెద్దిరెడ్డి, ఏపీఎస్పీసీ ఎస్ఈ కృష్ణారెడ్డి, జెట్పీటీసీ అమాస కుసుమా మోహన్,ఎంపీపీ ఈశ్వరయ్య,వైఎస్సార్ సీపీ మండల అద్యక్షుడు గంగాధరం, ఉపాధ్యక్షుడు నాగభూషణం రెడ్డి, వైస్ ఎంపీపీ ప్రభాకర,ఎంపీడీఓ వరప్రసాద్, డిప్యూటీ



తహసీల్దారు శ్యాంప్రసాద్ రెడ్డి, నేతలు పీఎల్ఆర్ రాజారెడ్డి, రాశెట్టి మధు,శీలం బాస్కర్,బెంగళూరు సాంబయ్య,ఆదం షరీఫ్,షావలీ,రమణయ్య,షేక్ బాషా,నిరంజన్ రెడ్డి,కందూరు

జనం కోసమే సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

## అంజి అంజి వినాయక స్వామి వద్ద ప్రత్యేక హెూమం

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్,..** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో సంకట చతుర్దశిని పురస్కరించుకొని అంజి అంజి వినాయక స్వామి వద్ద గణపతి హెూమ పూజలు శాస్త్రయుక్తంగా నిర్వహించారు. శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు , ఈఓ నాగేశ్వరరావు దేవస్థానం ఆధ్వర్యంలో సంకట చతుర్దశి నాడు గణపతి హెూమం నిర్వహించారు.ప్రతి సంకట చతుర్దశి నాడు అంజి అంజి వినాయక స్వామి వద్ద అనేకమంది భక్తులు తాము విడివిడిగా నిర్వహించుకోలేని గణపతి హెూమాన్ని ఆర్జిత సేవగా నిర్వహించుకుంటూ తమ కుటుంబాలకు గణపతి అనుగ్రహం కలుగుతుందని సంకట చతుర్దశిని పురస్కరించుకొని ఆలయంలోని అంజి అంజి గణపతి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు చేపట్టారు. ఆలయ అర్చకులు, వేదపండితుల ఆధ్వర్యంలో కలశ స్థాపన పూజలు నిర్వహించి, గణపతి హెూమాన్ని శాస్త్ర యుక్తం గా నిర్వహించారు.అనంతరం అంజి అంజి వినాయక స్వామి అభిషేకాన్ని నిర్వహించి, స్వామివారికి విశిష్ట అలంకారం చేశారు. ధూప దీప నైవేద్యాలు నివేదించి పూర్ణ హారతులు సమర్పించారు.ఈ గణపతి హెూమ పూజాది కార్యక్రమాల్లో శ్రీకాళ హస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు దేవస్థానం ఈవో నాగేశ్వరావు, దేవస్థానం ప్రధాన అర్చకులు కరుణాకర్ గురుకుల్ టెంపుల్ ఇన్స్పెక్టర్ హరి యాదవ్ దేవస్థానం అర్చకులు %ంఎన% శ్రీనివాసులు గురుకుల్, వేద పండితులు, హేమంత్ శర్మ ,ఆలయ అర్చకులు, గోవిందు శర్మ , మరియు ఆలయ అధికారులు చైర్మన్ సిసిసుదర్శన్ రెడ్డి రాజా, నాగరాజు మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## తొలగించిన నాయి బ్రాహ్మణులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలి

**వసూళ్లకు పాల్పడిన యానాదయ్య పై విజిలెన్స్ విచారణ చేపట్టాలి**

**యానాదయ్య కందారపు మురళికి క్షమాపణలు చెప్పాలి: రాధాదేవి**

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ ...** కార్మికుల సమస్యలను అంకితభావంతో పరిష్కరించడానికి పోరాటం చేసే సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళిపై టిటిడి బోర్డు సభ్యులు యానాదయ్య అనుచితంగా మాట్లాడడం తగదని, వెంటనే యానాదయ్య కందారపు మురళికి బహిరంగ క్షమాపణ చెప్పాలని టిటిడి మహిళా క్షురకుల వ్యవస్థాపకులు, అధ్యక్షులు కె.రాధాదేవి డిమాండ్ చేశారు. బుధవారం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ గా ఉన్న యానాదయ్య టిటిడి కళ్యాణ కట్టలో పెర్మనెంట్ పోస్టులు ఇప్పిస్తానని డబ్బులు వసూలు చేశారన్న ఆరోపణలు ఆయనపై ఉన్నాయన్నారు. ఎక్కడో హైదరాబాద్ నుండి వచ్చిన పుల్లయ్య భార్య దొంగ సర్టిఫికెట్తో ఉద్యోగం చేస్తున్న సాటి నాయి బ్రాహ్మణులే కదా అని సర్దుకుపోయామన్నారు. 80 లక్షల రూపాయలు వసూలు చేశారని క్షురకులు శ్రీహరి, నాగేంద్రపై ఆరోపణలు చేశారని కానీ విజిలెన్స్ నివేదికలో ఎక్కడ వారు వసూలు చేసినట్టుగా నిర్ధారణ కాలేదన్నారు. ప్రసాద్ అనే క్షురకుడిని కూడా ఇలానే ఇబ్బందులు పెట్టిన అతనిపై ఏ ఆరోపణలు లేకపోయినా అతన్ని విధుల నుండి తొలగించారన్నారు. ఎన్నో పోరాటాల ఫలితంగా టిటిడి చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి నేతృత్వంలోని పాలకమండలి క్షురకులకు 20వేల వేతనం ఇవ్వడం, అలానే తొలగించిన తొమ్మిది మందిని తిరిగి విధుల్లోకి తీసుకోవాలని నిర్ణయించడం శుభ పరిణామన్నారు. అధికారులు వెంటనే తొలగించిన వారిని విధుల్లోకి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సాటి నాయి బ్రాహ్మణులకు సేవ చేసే భాగ్యం కలిగిన యానాదయ్య మాత్రం వారి దగ్గరే దండుకోవడానికి ప్రయత్నిస్తున్నాడని, వసూళ్ల లావాదేవీలు ఎవరు జరిపారు స్వచ్ఛందంగా వారే విచారణ కమిటీ వేసుకోవాలని సూచించారు.

## సంస్కృతి వర్సిటీలో స్కిన్ కేర్ పై అవగాహన



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం హెల్త్ సెంటర్ అమరా హాస్పిటల్స్ డెర్మటాలజీ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో స్కిన్ కేర్ అవేర్నెస్ క్యాంప్ ను బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యాతిథిగా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జి.ఎస్.ఆర్ కృష్ణమూర్తి విచ్చేసి విద్యార్థులకు, ఉద్యోగులకు శారీరక, చర్మ సంబంధిత సమస్యలు, అనారోగ్యాలు, స్కిన్ డిసీజెస్ పై అమరా హాస్పిటల్స్ వారి డెర్మటాలజీ విభాగం ద్వారా నిర్వహించామని తెలిపారు.ఈ సందర్భంగా అమర హాస్పిటల్ వైద్యులు విద్యార్థులు అధ్యాపకులు వివిధ చర్మ సంబధిత వ్యాధులకు పరీక్షలు నిర్వహించి, చికిత్సను అందించారు. హెల్త్ క్యాంపును నిర్వహించిన అమరా హాస్పిటల్ వైద్య బృందాన్ని ఆయన అభినందించారు. విశ్వవిద్యాలయం అకాడమిక్ డీన్ ప్రొ.టి.వి.రాఘవాచార్యులు మాట్లాడుతూ శాస్త్ర జ్ఞానంతో పాటు ఆరోగ్య సంరక్షణకు కూడా విశ్వవిద్యాలయం ప్రాధాన్యతనిస్తుందని, అందులో భాగంగానే చర్మ సంబంధమైనటువంటి సమస్యలు ఉన్నట్లయితే వాటిని నివారణ కోసం స్కిన్ అవేర్నెస్ కార్యక్రమాన్ని చేపట్టామని చెప్పారు. విశ్వవిద్యాలయం ఇంచార్జ్ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఆర్జే రమాశ్రీ మాట్లాడుతూ విశ్వవిద్యాలయం సర్వతో అభివృద్ధికి సర్వదా కృషి చేస్తుందని అందులో భాగంగానే ఉద్యోగస్తులు, విద్యార్థుల ఆరోగ్య సంరక్షణలో భాగంగా అమర హాస్పిటల్ డెర్మటాలజీ విభాగం ద్వారా ఈ స్కిన్ అవేర్నెస్ ప్రోగ్రామ్ ను నిర్వహించారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అమరా హాస్పిటల్స్ డెర్మటాలజీ విభాగం డాక్టర్ జి.శ్రీకలా విద్యార్థులకు, ఉద్యోగస్తులకు చర్మ సంబంధిత పరీక్షను నిర్వహించి, తగిన సూచనలు సలహాలు అందించారు. ఈ కార్యక్రమం హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ బి.బాలదత్తాత్రేయ, డాక్టర్.శ్వేతా సంయుక్త ఆధ్వర్యంలో వైద్య సేవలు అందించారు. ఇందులో సుమారు 100కు పైగా విద్యుత్ ఉద్యోగులు చర్మ సంబంధిత వ్యాధులుపై పరీక్షలు నిర్వహించుకొన వైద్యులు సలహాలు, సూచనలు అందుకున్నారు.

## 55 బాటిల్ల అక్రమ మద్యం స్వాధీనం



**తిరుపతి (అర్బన్) ఫిబ్రవరి 28 (మేజర్ న్యూస్)...** పక్క రాష్ట్రాలలో సుంకం చెల్లించని మద్యం బాటిలను అక్రమంగా విక్రయిస్తున్న విక్రయదారులపై ఎస్.ఈ.బి అధికారులు బుధవారం దాడులు చేసి 55 ఒక లీటర్ బాటిల్లను స్వాధీనం చేసుకున్నారు. వివరాల్లోకి వెళితే జిల్లా ఎస్పీ మల్లికాగర్కు తిరుపతి ఎస్ ఈ బి అడిషనల్ ఎస్పి రాజేంద్ర సూచనల మేరకు బుధవారం ఉదయం స్థానిక మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పాత రేణిగుంట రోడ్డులో తిరుపతి అర్బన్ ఎస్ ఈ బి సి ఐ తమ సిబ్బందితో దాడులు నిర్వహించారు. ఈ క్రమంలో శ్రీనివాసపురంకు చెందిన చిన్నం బాలాజీ (సన్నాఫ్ సి వెంకటసుబ్బయ్య) వద్దనుండి పుదుచ్చేరికి చెందిన ఎక్సైజ్ సుంకం చెల్లించని అక్రమ మద్యం 34,980 రూపాయలు విలువ గల 55 (1 లీటర్) మాన్షన్ హౌస్ బ్రాండ్ బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం కేసు నమోదు చేసి తదుపరిని విచారణ నిమిత్తం అరెస్ట్ చేసి రిమాండుకుపంపడం జరిగింది.ఈ దాడుల్లో ఎస్సై స్వామినాథన్,హెడ్ కానిస్టేబుళ్లు మనోహర్, సుధాకర్ రాజు,కానిస్టేబుల్లు చిరంజీవి,వినోద్ పాల్గొన్నారు.ద

## వైసీపీ నుంచి టీడీపీలో చేరిక



**శ్రీకాళహస్తి రూరల్ మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ క్లస్టర్ చెంచయ్య నాయుడు గారు, యూనిట్ సతీష్, బూత్ ఇంచార్జి మణి ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి బొజ్జల సుధీర్ రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించరు,పార్టీలో చేరిన వారు విజయ్ కుమార్, బాలరామయ్య, చంద్ర, రావణయ్య, వీరాస్వామి, సుబ్బయ్య, వెంకటేష్, రోశయ్య, శంకరయ్య, వెంకటయ్య, కాలేబు, మణి, గంగయ్య, మంగయ్య, సుబ్బమ్మ, సురేష్, వెంకటేష్ వీరాస్వామి, మునీశ్వరి, శివ, చలపతి మరియు వారి మిత్ర బృందం 100 మంది పార్టీ లో చేరారు, ఈ కార్యక్రమంలో ద్వేషం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు,

## నేడు ఉచిత వైద్య శిబిరం

**తిరుపతి (అర్బన్) ఫిబ్రవరి 25 (మేజర్ న్యూస్) ..** స్థానిక తిలక్ రోడ్లో ఉన్న సాయి సుధా కంటి హాస్పిటల్ నందు గురువారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రాళ్లపల్లి సుధారాణి బుధవారం తెలియజేశారు.ఈ ఉచిత వైద్య శిబిరం నందు షుగర్,బీపీ వ్యాధిగ్రస్తులకు రెటీనా పరీక్షలు నిర్వహించి రేటినా డాక్టర్ చే ఉచిత సలహాలు సూచనలు ఇవ్వడం జరుగుతుందని వివరించారు.అదేవిధంగా డాక్టరు వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ ద్వారా శుక్లాలు ఉన్నవారికి ఉచిత శుక్లాల ఆపరేషన్ చేయబడడం జరుగుతుందని,ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్: సుధారాణి తెలియజేశారు.

## టైలర్స్ డే విద్య వైద్య క్రీడ అంశాలకు సంపూర్ణ సహకారం

**టైలర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు,**



శ్రీ కాళహస్తి మేజర్ న్యూస్ : శ్రీకాళహస్తి టైలర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో టైలర్స్ డే ఘనంగా జరుపుకున్నారు. శ్రీకాళహస్తి టైలర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ఆధ్వర్యంలో స్థానిక టైలర్ అసోసియేషన్ భవనం నందు 30వ వార్షికోత్సవ టైలర్స్ దినోత్సవం జరిపారు. ఈ సందర్భంగా టైలర్స్ దినోత్సవ పతాకాన్ని గౌరవ అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీనియర్ టైలర్స్ ను గౌరవ అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. అనంతరం టైలర్ అసోసియేషన్ ప్రతినిధులు గౌరవాధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ఘనం గా సత్కరించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ టైలర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు దేవస్థానం చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ సభ్యులందరూ కూడా టైలర్ డే శుభాకాంక్షలు టైలర్ అసోసియేషన్ లోని ప్రతి సభ్యుడికి తమ వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని మీలో తాను ఒక కుటుంబ సభ్యుడిని వివరించారు. శ్రీకాళహస్తి దేవస్థానాన్ని బహుముఖంగా అభివృద్ధి చేస్తున్నామని తెలియజేశారు. విద్య వైద్య క్రీడలకు సంబంధించి ఎప్పుడైనా సరే తగిన సహాయ సహకారాలు అందించడానికి తాము సిద్ధంగా ఉన్నామని మన కుటుంబాలను ఆర్థికంగా అభివృద్ధి చేసుకునే విధంగా ముందుకు పోదామని తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమాన్ని దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ప్రారంభించారు. కమిటీ అధ్యక్షులు సుబ్రహ్మణ్యం గౌరవ సలహా దారులు చాంద్ బాషా , శ్రీనివాసులు కమిటీ సభ్యులు అశోక్,అమర్నాథ్, రాజా, సుధాకర్, సెల్వ, నాగేంద్ర, బత్తినయ్య, మల్లికార్జునయ్య, మహిళా సభ్యులు ముని లక్ష్మి, రేవతి మరియు టైలర్స్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పండ్ల పరిశ్రమలో విద్యుత్ వినియోగం పై అవగాహన సదస్సు

**సమాఖ్య కార్యదర్శి కట్టమంచి బాబి**

చిత్తూరు అర్బన్ మేజర్ న్యూస్. పండ్ల పరిశ్రమలో గల పరికరాల వినియోగం కోసం విద్యుత్ ను ఎలా వినియోగించాలి అంశం పై అవగాహన కార్యక్రమాన్ని ఎ పి ఐ టి సి ఓ లిమిటెడ్ వారి సాంకేతిక పరిజ్ఞానాన్ని పండ్లపరిశ్రమ యాజమాన్య నిర్వహకులకు అవగాహన కల్పించడం కోసం నగరంలోని స్థానిక కే బీ ఆర్ మ్యాంగో భవన్ నందు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి ఎ పి ఐ టి సి ఓ లిమిటెడ్ నుంచి శ్రీనివాసరావు , గోపాల్ రావు టెక్నికల్ కమిటీ నుంచి అహ్మద్ పాల్గొనడం జరిగిందన్నారు. జిల్లా పండ్ల పరిశ్రమల సమాఖ్య నుంచి యాజమాన్యం ఎలక్ట్రికల్ అండ్ మెకానికల్ స్టాఫ్ ఇతరులు పాల్గొనడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా గురువారం వివిధ పనుల పరిశ్రమలలోని యంత్రాలను పరిశీలించడం వాటికి విద్యుత్ వినియోగంలో మెలుకువలను నేర్పడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు బాలకృష్ణ రెడ్డి, తలపులపల్లి బాబు రెడ్డి ఇతర పరిశ్రమల యజమానులు పాల్గొనడం జరిగిందన్నారు.

# భారతీయ విమాన శాస్త్ర పరిచయంపై ఉపన్యాసం




**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూ**...శ్రీవేంకటేశ్వర వేద విశ్వవిద్యాలయం వేద వాంగ్మయంలో వైమానిక శాస్త్ర విజ్ఞానంభారతీయ విజ్ఞానధార ఉపన్యాస మాలికలో భాగంగా బుధవారం ప్రాచీన భారతీయ విమాన శాస్త్ర పరిచయం అనే శీర్షిక పైన ఉపన్యాస కార్యక్రమం రామేశ్వర భవనంలో కులపతులు ఆచార్య రాణి సదాశివమూర్తి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వేద శాస్త్ర పురాణ జ్యోతిష్య న్యాయ వేదాంత పండితులు బ్రహ్మశ్రీ చిర్రావూరి శివరామకృష్ణ శర్మ విచ్చేసి ప్రసంగించారు. భారతీయ వేద ఇతిహాస శాస్త్రాల్లో నిగూఢముగా నిక్షిప్తమైనటువంటి వైజ్ఞానిక అంశములలో భారద్వాజ మహర్షి రచించిన బృహత్ యంత్ర సర్వస్వము లోని విమాన శాస్త్ర పరిచయము గూర్చి తెలియజేశారు. ఈ విమాన శాస్త్రంలో వైమానిక ప్రకరణలో ఋగ్వేద మంత్ర సంబంధమైన త్రిపుర విమానము గూర్చి తెలియజేశారు. విమానము తయారు చేయాలంటే 32 రహస్యాలు తెలియాలని ఏడు కక్ష్యలు ఉన్నాయని మాంత్రిక ,తాంత్రిక ,రేఖ, కక్ష ,కేంద్ర మార్గాలుగా ఉన్నాయని, విమానం తయారు చేయడం కోసం 31 అంగాలు తెలియాలని విమానము నడుప వారు ధరించే దుస్తులను 27 రకముల రసాయా నములతో శుద్ధిచేసి వస్త్రాన్ని తయారు చేయాల న్నారు. అలాగే విమాన లో ఉండే వారు రుతువును బట్టి ఆహారాన్ని ఐదుసార్లు స్వీకరించాలన్నారు. ఆ ఆహారము గిలికి రూపంలో ఉండాలని తెలియజే శారు. అదే విధముగా ఏడు రకాల దర్పణములను విమానానికి పెట్టాలని వాటివల్ల అనేక ఉపయోగాలు ఉన్నవనియూ అంతరిక్ష విమానాలు ఆరు రకాలని అభ్రకం ద్వారా విమానం తయారు చేయాలని, ఈ విధమైనటువంటి అనేక విషయాలను ఆ గ్రంథం లోనివి క్రోడీకరించి విద్యార్థులకు అధ్యాపకులకు ప్రేరణ కలిగే విధంగా వైదిక శాస్త్రంలో ఉన్నటు వంటి రహస్యములను తెలియజేశారు. అనంతరం కులపతులు ఆచార్య రాణి సదాశివ మూర్తి మాట్లాడుతూ భరద్వాజ మ హర్షి రచించినటువంటి బృహత్ యంత్ర సర్వస్వం లోని 41 వ అధికరణం వైమానిక అధికరణమని దా నికి సంబంధించి నటువంటి ప్రతులను ప్రదర్శించి అందులోని రహస్యములను ముఖ్య వక్త చెప్పినటు వంటి విషయాల గురించి తెలియజేశారు ఆ పుస్తక ములకు బోధానంద యతీశ్వరుల వ్యాఖ్యానం కలద ని మహాభారతంలో 350 శాస్త్రాలకు పైగా శాస్త్రాలు చెప్పబడి ఉన్నాయని వీటన్నిటిని అధ్యయనం చేసి సనాతన ధర్మాన్ని ప్రచారం చేయాలని ఆ బాధ్యత మన వేద విశ్వవిద్యాలయం పై ఎంతో ఉందని మన విద్యార్థులకు ఉన్నత లక్ష్యాలు ఉండాలని తెలియ జేశారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య రాధాగో వింద త్రిపాఠి సంయోజకులు ఆచార్య రాధేశ్యామ్ డాక్టర్ సౌమ్యనారాయణ డీన్స్ అధ్యాపకులు విద్యార్థు లు పాల్గొన్నారు.

## తిరుపతిలో కొనసాగుతున్న ప్రజాపోరు



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** ...భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి పిలుపుమేరకు తిరుపతిలో బిజెపి ప్రజాపోరు కార్యక్రమం నిరంతరంగా కొనసాగిస్తున్నారు. ఇందులో భాగంగా బుధవారం 6వరోజు తిరుపతి నగర పరిధిలో ఎంఆర్ పల్లి ప్రాంతంలో వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలు, ప్రజా వ్యతిరేక విధానాలు ఎండగడుతూ కేంద్ర ప్రభుత్వ ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రజల వద్దకు తీసుకువెళ్లే ప్రజా పోరు యాత్ర కార్యక్రమన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఆంధ్రప్రదేశ్ రాష్టానికి అందిస్తున్న ఉచిత రేషన్ రాష్ట్ర ప్రభుత్వం తమ ఉచిత బియ్యంగా ఇస్తున్నట్లు ప్రచారం చేసుకుంటున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం కల్పిస్తున్న అనేక మౌలిక సదుపాయాల గురించి ప్రజలకు తెలియజేస్తూ రానున్న ఎన్నికల్లో బీజేపీకి ఆంధ్రలో ఒక్కసారి మరో కేంద్రంలో మరొకసారి అధికారం చేపట్టే విధంగా ప్రజల కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి ప్రజా పోరు కన్వీనర్ ఎస్ ముని సుబ్రహ్మణ్యం, డాక్టర్ దగ్గు మాటి శ్రీహరిరావు ,వరప్రసాద్, పొనగంటి భాస్కర్, పెనుబాల చంద్రశేఖర్, డాక్టర్ నరేష బాబు ,గూండాల నాయక్, మల్ల కుప్పం శేఖర్, జల్లి మధుసూదన్, కొండేటి ప్రేమ్ కుమార్, మురళీ, సుబ్బు యాదవ్, శరత్ కుమార్, నందు, రవి ప్రసాద్, గూండాల గోపినాథ్ రెడ్డి, సుబ్రమణ్యయం రెడ్డి, కోదండ రామయ్య, నాయకులు పాల్గొన్నారు.

## వన్నె రెడ్లకు అండగా సిపాయి

### మృతి చెందిన కుటుంబాలకు బరోసాతో చేయూత

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్** :శ్రీకాళహస్తి పట్టణం 35 వ వార్డులో నివాసం ఉంటున్న సుబ్రమణ్యంరెడ్డి గత కొద్ది రోజుల క్రితం అనారోగ్యం కారణంగా మృతి చెందాడు. బుధవారం రష్ హాస్పిటల్ అధినేత ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి. సుబ్రహ్మణ్యం వారి కుటుంబాన్ని పరామర్శించి ధైర్యంగా ఉండాలని వారి కుటుంబ సభ్యులకు అండగానిలిచారు. వారికుటుంబానికి సిపాయి భరోసా కింద ఏడాదికి సరిపడ 40 రకాల నిత్యవసర సరుకులు వారికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో ఉన్న ప్రజలకు ఎవరికి ఎటువంటి కష్టం వచ్చినా ఆదుకోవటానికి తాను సిద్ధంగా ఉన్నానని తెలిపారు. అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పేద ప్రజలకు అందిస్తున్న సంక్షమ పథకాలు భారతదేశంలో మరి ఏ రాష్ట్రంలో కూడా ఇటువంటి సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అమలు కావడం లేదని తెలిపారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో శ్రీకాళహస్తి నియోజకవర్గం వైఎస్ ఆర్ పార్టీ అభ్యర్థి బియ్యపు మధుసూదన్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో రత్నం రెడ్డి,మురళి కృష్ణ రెడ్డి, వడ్లతంగల్ బాలాజీ ప్రసాద్ రెడ్డి,స్వామి రెడ్డి భరత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా జాతీయ సైన్స్ డే వేడుకలు

**తిరుపతి రెవెన్యూ మేజర్ న్యూస్** : జాతీయ సైన్స్ డే వేడుకల సందర్భంగా, బ్యూరోలోని అన్ని యూనిట్లు పోస్టర్ మేకింగ్, ఇన్‌స్టాలేషన్, జామ్, డిబేట్, క్విజ్, ఎస్సే రైటింగ్, వన్ మినిట్ వీడియోలో పోటీ వంటి వివిధ ఈవెంట్‌లను నిర్వహించాయి మరియు వివిధ పాఠశాల పిల్లలకు (ఏడు పాఠశాల) వివిధ పోటీలను నిర్వహించాయి. శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం విభాగాలకు చెందిన మరియు విద్యార్థులు బహుమతుల పంపిణీని వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డి.భారతి, కోఆర్డినేటర్, ప్రొ. విద్యావతి, ప్రత్యేక అతిథులు డాక్టర్ ప్రసాద్ శాస్త్రవేత్త మోడల్ గ్రామీణ ఆరోగ్య పరిశోధన యూనిట్ ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం మరియు వెన్నెల సాహితీ , శాస్త్రవేత్త' స్వదేశీ సాంకేతికత యొక్క ప్రాముఖ్యత మరియు యాంటీబయాటిక్స్, ప్రోబయోటిక్స్ యొక్క సరైన వినియోగంపై ప్రత్యేక ఆహ్వానితులైన డాక్టర్ యు.వి.ప్రసాద్ ఐ డాక్టర్ వెన్నెల సాహితీవేత్తలు ప్రసంగించారు

## ఉన్నత విద్యావంతులు మచ్చ లేని వారు: నాగేశ్వరరావు




**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** ...నేడున్న రాజకీయ పార్టీల్లో ప్రజా ప్రయోజనాల కోసం పనిచేసే వారు కరువుతున్నారని, ఉన్నత విద్యావంతులు సభ్యులుగా ఏర్పడిన పార్టీ నేషనల్ స్కాలర్స్ పార్టీ అని ఆ పార్టీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్ నాగేశ్వరరావు అన్నారు. బుధవారం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం యుజిసి బడ్జెట్లో 6900 కోట్ల రూపాయలను కేటాయించకుండా నిర్వీర్యం చేసందన్నారు. ప్రస్తుత గణాంకాల ప్రకారం నిరుద్యోగుల సంఖ్య రాష్ట్రంలో, దేశంలో కలిపి 12 కోట్ల వరకు ఉందని ఐఎంఎఫ్ నివేదిక పేర్కొంటుందన్నారు. ఏడాదికి నాలుగున్నర లక్షల మంది విద్యావంతులుగా సమాజంలోకి అడుగుపెడుతున్న, కొద్దిపాటి ఉద్యోగాలు కల్పించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిస్థాయిలో విఫలమవుతున్నాయన్నారు. ఉన్నత విద్యావంతులు మచ్చ లేని వారు మాత్రమే దేశాన్ని ఒడిదుడుకులతో ఉన్న ఆర్థిక పరిస్థితుల నుండి రాబడి ఆర్థిక పరిస్థితులకు తీసుకు రాగలరన్నారు. ఉన్నత విద్యకు ఎలాంటి ప్రామాణిక కేటాయింపులు గడిచిన ఏళ్లలో చంద్రబాబు గాని, ప్రస్తుతం ఉన్న జగన్మోహన్ రెడ్డి గాని చేయలేదన్నారు. విద్యావంతులు దేశ, రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను అధ్యయనం చేస్తూ నేషనల్ స్కాలర్స్ పార్టీకి మద్దతుగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించి మేనిఫెస్టోను వివరించారు. ఈ విలేకరుల సమావేశంలో పార్టీ సభ్యులు విజయ్ కుమార్, శ్రీనివాసరావు, పార్టీ కోశాధికారి శ్రీవిద్య, వెంకట్ నాయక్ పాల్గొన్నారు.

## ఘనంగా నేషనల్ సైన్స్ డే వేడుకలు



**శాంతిపురం మేజర్ న్యూస్**...స్థానిక మండల పరిధిలోని శ్రీ శ్రీ పరమహంస యోగానంద విద్యాలయ సీ.బీ.ఎస్.ఈ పాఠశాల నందు ఎంతో ఘనంగా, వైభవంగా జాతీయ సైన్స్ దినోత్సవాన్ని జరిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రిన్సిపల్ ఆజాద్ హుస్సేన్ పాల్గొని సైన్స్ దినోత్సవం గురించి మాట్లాడుతూ అన్ని సబ్జెక్టులతో సమానంగా సైన్సును కూడా చక్కగా చదవడం వలన విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందని, ప్రాచీన కాలం నుంచి నేటి వరకు సైన్స్ లో వచ్చిన మార్పుల వలన మానవులు గణనీయమైన ప్రగతిని సాధించారని,సైన్స్ లేనిదే ప్రపంచం లేదని విద్యార్థులకు తెలియజేశారు. సైన్స్ ఉపాధ్యాయులు నారాయణరెడ్డి మాట్లాడుతూ సైన్స్ డే ఎందుకు జరుపుకుంటారో మరియు రామన్ ఎఫెక్ట్ అంటే ఏమిటో ? సి.వి రామన్ నోబెల్ బహుమతి ఎప్పుడు స్వీకరించారో ఆయనకు సంబంధించిన ఇతర విషయాలను విద్యార్థులకు తెలియజేశారు. ఇతర సైన్స్ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు సైన్స్ యొక్క ప్రాధాన్యతను గురించి ఉపన్యసించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కొంతమంది విద్యార్థులు గొప్ప శాస్త్రవేత్తల వేషధారణలో వచ్చి అందరిని అలరించారు. ఈ కార్యక్రమానికి విద్యార్థులు, సైన్స్ డిపార్ట్మెంట్ కు చెందిన ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు సంపత్ ,నలిని అక్షత, ప్రియాంక ,పల్లవి,మౌనిక, షబ్రిన్ మరియు విద్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నిర్మాణంలో వున్న రహదారులను పూర్తి చేయండి

### డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి



**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** తిరుపతి నగరంలో నిర్మాణంలో వున్న రహదారులను, కనెక్టివిటి రోడ్లను పూర్తి చేయాలని మునిసిపల్ కార్పొరేషన్ సూపరింటెండెంట్ ఇంజనీర్ మోహన్ కు తిరుపతి నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్, తిరుపతి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్ రెడ్డి తెలిపారు. తిరుపతి నగరంలోని 17వ డివిజన్లో జరుగుతున్న కనెక్టివిటి రహదారి నిర్మాణాన్ని భూమన అభినయ్ రెడ్డి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 17వ డివిజన్లోని ఆర్.సి రోడ్డు నుంచి పళని థియేటర్, దాసరి మఠం గోపాల్ రాజ్ కాలనీ మీదుగా డి.ఆర్ మహల్ రోడ్డును కలుపుతూ నూతనంగా కనెక్టివిటి రహదారిని నిర్మిస్తున్నామన్నారు. ఈ రహదారి పూర్తి అయితే చాలా వరకు ట్రాఫిక్ ఇబ్బందులు తగ్గుతాయన్నారు. టీటీడీ, మునిసిపల్ అధికారులు సమన్వయం చేసుకుంటూ రహదారి నిర్మాణాన్ని పూర్తి చేయాలన్నారు. ఈ ఊరు అయినా అభివృద్ధి చెందాలంటె సరైనా రహదారులు వుండాలనే ఉద్దేశంతో, తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కౌన్సిల్ అనుమతితో తిరుపతిలో మాస్టర్ ప్లాన్ రోడ్లు, కనెక్టివిటి రహదారులు, ఫ్రీ లెఫ్టులు ఏర్పరుస్తున్నట్లు తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు, కార్పొరేటర్ తమ్ముడు గణేష్, ఎస్.ఈ మోహన్, వైసిపి నాయకులు తాళ్ళూరి ప్రసాద్, సోమశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### తపాల శాఖ సంక్షేమ పథకాలు ప్రతి పేదవానికి అందాలి

**తిరుపతి మంగళం మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వంలో భాగమైన తపాలా వడమాలపేట నందు డాక్ కమ్యూనిటి డెవలప్మెంట్ ప్రోగ్రామ్ ( డి సి డి పి) కార్యక్రమమును ఘనంగా ర్యాలి జరపడం జరిగినది. ఇందులో భాగంగా తపాలా శాఖా సిబ్బంది కె ఆరుముగం, అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆఫ్ పోస్టు ఆఫీసస్ (ఏ ఎస్ పి) పాల్గొని ప్రజలందరికి తపాలా శాఖా ప్రవేశ పెట్టిన స్కీమ్స్ గురించి వివరించారు. సేవింగ్ బ్యాంక్స్, తపాలా భామా గసరంచి వివరించారు. కేవలం రు.399 కడితే ఒక సంవత్సరం లోపల ప్రమాధం జరిగి మరణం సంభవిస్తే పదిలక్షలు రూపాయలు పొందవచ్చు. ఆదార్ సేవలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలా పథకాలను అన్ని పోస్టు ఆఫీసు లలో పొందవచ్చని ఆరుముగం, ఏ ఎస్ పి చెప్పారు. సబ్ పోస్ట్ మాస్టర్ కిషోర్, బ్రాంచి పోస్టమాస్టర్లు, పోస్ట్మాన్లు లు అందురూ పాల్గొన్నారు.

# మహిళ వర్సిటీలో కేకలతూరి కృష్ణయ్య ధర్మనిధి సదస్సు



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:**తెలుగు అధ్యయన శాఖ శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో తిరుపతి శ్రీకేకలతూరి కృష్ణయ్య ధర్మనిధి సదస్సును బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విసి జయపూరు భారతి హాజరై మాట్లాడుతూ అసాధారణ కృషితో తనను తాను తీర్చుదిద్దుకున్న గొప్ప వ్యక్తి కేకలతూరి కృష్ణయ్య అని అన్నారు. ఈ రచయిత ప్రకృతిలోని అందచందాలను, పర్యావరణ స్పృహ ఆధారంగా వారి రచనలలో తెలియజేశారని, నేటి యువతకు మార్గదర్శం చేయాలని వారు కాంక్షించిన తీరును అభినందించారు. తెలుగు అధ్యయన శాఖకు ధర్మనిధిని అందజేసినందుకు వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షులుగా విచ్చేసిన ఆచార్య కె. అనూరాధ, డీన్. ఎస్.ఎస్.ఎస్.హెచ్.ఎం మాట్లాడుతూ అందరినీ పరిచయం చేసి కేకలతూరి కృష్ణయ్యను గురించి వివరించారు. వై సుభాషిణి ఇన్ చార్జ్ తెలుగు శాఖాధ్యక్షులు ఆధునిక తెలుగు కథానిక– పర్యావరణ స్పృహ అనే అంశం మీద మాట్లాడుతూ మనిషి నుంచే పర్యావరణానికి విచక్షణారహితంగా కీడు జరుగుతోందని తెలిపారు. మైనంపాటి భాస్కర్, సలీం, చిత్తరువు మధు, గన్నవరపు నరసింహమూర్తి, బెలగం భీమేశ్వం రావు రచయితలను గురించి వారు తెలిపారు. మనిషి దేహమే ఒక జబ్బుల నిలయంగా మారుతుందని, రచయితలు తెలిపిన వర్ణనలతో కూడిన అంశాలను పర్యావరణ స్పృహ ద్వారా తెలిపారు. సమస్యలకు లోను కావాల్సిన స్థితిలో జన్యుపరమైన పంటలు మొదలైన వాటిని వివరించిన "కీలు బొమ్మలు" కథ వివరించారు. పాలిథిన్ కవర్ల వాటిని గురించి "గ్లోబలైజేషన్" అనే కథలో వివరించారు. నాగరికత పెరిగిన సందర్భంలో మనిషి కొని తెచ్చుకునే కష్టాలు చాలా ఉన్నాయని వీరు భావించారు. ఆకు పచ్చనిమాయ, మురికి, మనిషే మామిడి చెట్టు వంటి కథలను వారు వివరించారు. అన్ని రకాల కాలుష్యాలని గూర్చి ఆమె కథా ముఖంగా వివరించారు. సదస్సు సంచాలకులు డా.డి.యువశ్రీ మాట్లాడుతూ కేక లతూరి కృష్ణయ్య 5 లక్షల రూపా యలు తెలుగు శాఖకు అందించారన్నారు. ఈ కార్యక్రమాన్ని ఇదే రోజు జరపాలని కేకలతూరి వివాహ దినోత్సవం సందర్భంగా జరుగుతుందని వారు తెలిపారు. కేకలతూరి కృష్ణయ్య గారి జననం గురించి, వారి జీవిత అంశాల గురించి తెలిపారు. ఈయన పుస్తకాలు మెరుగైనవిగా వీరు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో నలుగురు వక్తలు పర్యావరణ స్పృహ మీద ప్రసంగిస్తారని వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి వక్తగా విచ్చేసిన డా. నాళేశ్వరం శంకరం ప్రముఖకవి హైదరాబాద్ ఈయన ఆధునిక తెలుగు నవల– పర్యావరణ స్పృహ అనే అంశం మీద మాట్లాడుతూ ఆదిమానవుడు ప్రకృతిలో జన్మించాడని మనం తెలియకుండానే ఎంతో ధ్వస%శీ% అయిపోతున్నామని కారణం ప్రకృతి పరంగా మానవుడే అని ఆయన తెలిపారు. ప్రపంచీకరణ నేపథ్యంలో ప్రకృతి విషయంలో వారు గ్రామం నుంచి వచ్చానని పర్యావరణానికి మా ఊరే ఖచ్చితమైన ఉదాహరణ అని ఆయన తెలిపారు. ప్రత్యక్షంగా పర్యావరణ ఉద్యమంలో ఆయన పాల్గొన్నట్లు తెలిపారు. సురేపల్లి సుజాత మొదలైన రచయితలను వారు కొనియాడారు. 'నీలి పాప' నవలలను గూర్చి ఆయన తెలిపారు. తెలంగాణ ప్రాంతం నుంచి పర్యావరణానికి తోడ్పడే నవలలను ఆయన విశ్లేషించారు. పరిశ్రమల వల్ల భూగర్భ జలాలు కలుషితం అవుతున్న తీరును నవలాపరంగా వారు విశ్లేషించారు. పర్యావరణంలోకి వెళితే మానవ సంబంధాలు విధ్వంసం అవుతున్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన డా.కొండపల్లి నీహారిణి ప్రముఖ కవయిత్రి, రచయిత్రి, మయూఖ, తరుణి, పత్రికల సంపాదకులు ఆధునిక తెలుగు కవిత్వం– పర్యావరణ స్పృహ అనే అంశం మీద మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించుకోవలసిన బాధ్యత మన మీద ఉందని, జీవితమనే పాఠశాలలో నిత్యం చదువుకునేవారమే మనమందరం అని పకృతి పెద్ద ఉపాధ్యాయిని అని ఆమె వర్ణించారు. ప్రకృతి నేర్పించే పాఠాలకు జవాబు దారిగా ఉండాలని, వాల్మీకి మొదలు అడవి వర్ణన దగ్గర నుంచి మొదలుపెట్టి భారతం, రామాయణం లాంటి ఉపనిషత్తు గ్రంథాలలో ని విషయాలను ఆమె వివరించారు. ప్రకృతి కంటే ముందు కాలం మనల్ని నడిపిస్తుందని వారు తెలిపారు. కవిత్వం పర్యావరణ స్పృహపరంగా వివరిస్తూ ఎన్నో కవితలను వారు విశ్లేషించారు. వచన కవిత్వం ప్రక్రియలో పాటలు, గేయాలు, మినీ కవితలు మొదలైన వాటిలో ప్రకృతిని రచయితలు వివరించిన తీరును వారు కొనియాడారు. డా.వి.కృష్ణవేణి మాట్లాడుతూ ఆధునిక తెలుగు నాటకం– పర్యావరణ స్పృహ అనే అంశం మీద మాట్లాడుతూ ప్రజల్లో స్పృహ కలిగించడానికి నాటకాలు ప్రముఖ పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. మాభూమి నాటకం గురించి వారు వివరించారు. వసంత లక్ష్మి, కొండ నుంచి కడలిదాకా గోదావరి, గులాబి ప్రసవించింది. సహజీవనం, నవ్వని పువ్వు మొదలైన నాటకాలను వారు వివరించారు. సంపెంగ తోట, ఆకుపచ్చని కోరికలు, ఆ వెచ్చని సముద్రం, రాధా లాంటి నాటకాలను వివరించారు. నాటకం అంతగా అభివృద్ధి చెందలేదని నాటకాన్ని అందరూ కలిసి పోషించాల్సిన అవసరం ఉందని తెలిపారు. నాటక రంగం ప్రజల్లో చైతన్యాన్ని నింపుతుందని డా.లక్ష్మీ ప్రియ, ఎన్.సుమలత అన్నారు. ఈ కార్యక్రమంలో ఆచార్య హరిపద్మ రాణి, డా.నీరజ, డా.అనురాధ, డా.అనిత, డా.మల్లేశ్వర రావు, డా.కలవకుంట రామమూర్తి, కృష్ణ స్వామి రాజు, సాహితీవేత్తలు, పరిశోధక విద్యార్థినులు పాల్గొన్నారు.

## సెల్ఫ్ డిఫెన్స్ పై శిక్షణ



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్ :** శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలోని మహిళా అధ్యయన కేంద్ర అసోసియేట్ ప్రొఫెసర్. డాక్టర్. డి. ఉమాదేవి ఆధ్వర్యంలో సెల్ఫ్ డిఫెన్స్ అనే అంశం పైన ఒక వారం రోజుల శిక్షణ కార్యక్రమాన్ని శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయ విద్యార్థులకు 26 వ తేదీ నుండి మార్చి 2వ తేదీ వరకు జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్. కె.అనురాధ,సోషల్ సైన్స్ డీన్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో దూసుకుపో తున్నారు, ఈ క్రమంలో మహిళలపై వేధింపులు, దాడులు కూడా పెరుగుతున్నాయని, ఆపద సమయంలో సహాయం కోసం ఎదురు చూడటం కంటే తమని తాము రక్షించుకునే ఆత్మరక్షణ విద్యల్లో మెలకువలను నేర్చుకోవడంలో శిక్షణ తప్పక తీసుకోవాలని లక్ష సాధనలో ఎదురయ్యే అవరోధాలను అధిగమించినప్పుడే విజయం సాధ్యమవుతుందని తెలిపారు. తదుపరి మహిళ అధ్యయన కేంద్ర, విభాగ హెడ్ ఇంచార్జ్ డాక్టర్.పి.నీరజ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆత్మవిశ్వాసంతో అవరోధాలపై ఆధిపత్యం సాధించగలిగితే విజయం సాధించడం మరింత సులభతరం అవుతుందని ఆపద సమయంలో భయపడకుండా చిన్నపాటి టెక్నికల్ ను ఉపయోగించి ప్రత్యర్థులను నేల కూల్చే మార్షల్ ఆర్ట్స్ విద్య అమ్మాయిలకు ప్రస్తుత పరిస్థితుల్లోఎంతో అవసరం అని ఈ వారం రోజుల శిక్షణ సమయాన్ని క్రమశిక్షణతో నేర్చుకొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు తెలియజేశారు. తదుపరి డాక్టర్. డి.ఉమాదేవి మాట్లాడుతూ ప్రతి ఒక బాలిక మహిళ స్వీయ రక్షణ చిట్కాలను నేర్చుకుని తీరాలని మార్షల్ ఆర్ట్స్ ప్రాక్టీస్ కి మహిళలకు సాధారణ ఫిట్నెస్ చాలు అని, ఈ ప్రాక్టీస్ లో దేహం శక్తివంతమవుతూ, ఫ్లెక్సిబుల్ గా ఉంటుందని, ప్రమాదం ఎదురైతే స్పందించాల్సిన మెదడు ఈ ప్రాక్టీస్ వల్ల చురుగ్గా ఉంటుందని, దాంతో తక్షణమే అప్రమత్తమై మెలకువలతో వేగంగా స్పందిస్తుందని ఆత్మరక్షణ విద్యల సహాయంతో ఆపద నుండి బయటపడ వచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్షల్ ఆర్ట్స్ శిక్షకులుగా ధనంజయలు విచ్చేసి విద్యార్థులకు మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉండుటకు ఆత్మవిశ్వాసం,ఏకాగ్రత,పరిశీలన తదితర అంశాల పైన పూర్తి అవగాహన కల్పించి ఆత్మరక్షణ సాధనంగా మార్షల్ ఆర్ట్స్ ఏ విధంగా ఉపయోగపడుతుందో తెలుపుతూ,స్వీయ రక్షణ చిట్కాలను విద్యార్థులతో ప్రాక్టీస్ చేయించారు.ఏ కార్యక్రమంలో మహిళా అధ్యయన కేంద్ర రీసెర్చ్ అసిస్టెంట్.డాక్టర్. ఎం ఇంద్రాణి సహకరించారు.

### కమ్యూనికేషన్ డిజిటలైజేషన్ ఆటోమేషన్‌లపై అవగాహన

**తిరుపతి రెవిన్యూ మేజర్ న్యూస్ :** శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం లో రెండు రోజులపాటు ఆరెంజ్ బిజినెస్ సర్వీసెస్, ఢిల్లీ టీం క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహించారు. వారు వారి కంపెనీ యొక్క కమ్యూనికేషన్ డిజిటలైజేషన్ మరియు ఆటోమేషన్ గురించి వివరించారు. ఇ సదర్బంగా ఉపకులపతి ఆచార్య డి.భారతి, రిజిస్ట్రార్ ప్రొ.ఎన్.రజిని, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ ప్రొఫెసర్ కిషోరి మాజీ ప్లేస్‌మెంట్ అధికారి ప్రొఫెసర్ ఆర్. ఉష, ఇంజనీరింగ్ కాలేజ్ డైరెక్టర్ ప్రొఫెసర్ . మల్లికార్జున, ఆరెంజ్ బిజినెస్ సర్వీసెస్ టీం వారిని సత్కరించారు. ఈ కార్యక్రమములో ప్లేస్‌మెంట్ కోఆర్డినేటర్ రమేష్ బాబు ప్లేస్‌మెంట్ సభ్యులు . మాధవి , ఉమా పాల్గొన్నారు



### యువమోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా దాము రాయల్ నియామకం

తిరుపతి రెవెన్యూ మేజర్ న్యూస్ : భారతీయ జనతా పార్టీ యువజన విభాగం అయినటు వంటి భారతీయ జనతా యువమోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా దాము రాయల్ కు మరొకసారి అవకాశం కల్పించిన రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి గారికి రాష్ట్ర యువ మోర్చా అధ్యక్షులు మెట్ట వంశీకృష్ణకి ధన్యవాదాలు తెలియ చేశారు. యువమోర్చాని బలోపేతం చేసే దిశగా అనేక అంశాలపై గత గత 12 సంవత్సరాలుగా విద్యార్థి దశ నుండి అనేకమైన బాధ్యతలను నిర్వహించడం జరిగింది 2012లో భారతీయ జనతా పార్టీ సాధన సభ్యత్వం తీసుకొని అప్పటినుంచి కార్యక్రమాల్లో పాల్గొనడం 2013 సంవత్సరంలో యువ మోర్చా చిత్తూరు జిల్లా కార్యదర్శిగా 2016లో చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శిగా 2019 జిల్లా ఉపాధ్యక్షులుగా 2021 రాష్ట్ర ప్రత్యేక ఆహ్వానితులుగా తిరిగి నేడు రాష్ట్ర యుమోర్చా కార్యవర్గ సభ్యులుగా అధికారికంగా జారీ చేయడం జరిగింది.

## పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన మోహిత్ రెడ్డి



**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:**సీఎం జగన్మోహన్ రెడ్డి పార్టీలకతీతంగా సంక్షేమ, అభివృద్ధి ఫలాలను అందించారని, రానున్న ఎన్నికల్లో ప్రజలు అభివృద్ధివైపే నిలబడతారని చంద్రగిరి నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి అన్నారు. బుధవారం మంగళం పరిధిలోని మంగళం, సప్తగిరి కాలనీ, రణధీరపురం గ్రామపంచాయతీలలో ఏపీకి జగన్ ఎందుకు కావాలి అనే కార్యక్రమంలో భాగంగా పార్టీ జెండాలను ఆయా పంచాయతీలలో ఆవిష్కరించారు. యువ నాయకుడు సతీష్(నాని) ఏర్పాటుచేసిన వైసిపి పార్టీ కార్యాలయాన్ని మోహిత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆసరా చెక్కులను మోహిత్ రెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో మంగళం డివిజన్ వైసిపి అధ్యక్షులు ప్రళయకావేరి నారాయణరెడ్డి, హరికృష్ణ, శివశంకర్ రాజు, లక్ష్మీనారాయణ, అశోక్ కుమార్ రెడ్డి, రాంబాబు, బైరెడ్డి రమేష్, సుధాయాదవ్, ఆయా పంచాయతీల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, వార్డు మెంబర్లు, ప్రజలు పాల్గొన్నారు.

## గుడిసెలు తొలగించిన ఎర్రగుట్టపైనే స్థలాలు చూపాలి:సి.పి.ఎం డిమాండ్

**తిరుచానూరు, మేజర్‌న్యూస్:**వైసీపీ ప్రభుత్వం పేదలకు అండగా నిలబడకుండా వారిపై నిరంకసత్వాన్ని చూపడం దారుణమని సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు ఆగ్రహించారు.కరకంబాడి వద్ద ఎర్రగుట్టపై పేదలేసుకున్న గుడిసెలను తొలగించినందుకు, అక్రమంగా అరెస్టు చేసినందుకు నిరసిస్తూ బుధవారం తిరుపతి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద సిపిఎం ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందారపు మురళి, అంగేరి పుల్లయ్య మాట్లాడుతూ ఏమి నేరం చేశారని పేదలేసుకున్న గుడిసెలను కూల్చివేసి, పేదల పక్షాన పోరాడుతున్న సిపిఎం నేతలను ఎలా అరెస్టు చేస్తారని ప్రశ్నించారు. అనంతరం డిఆర్ఓ పెంచల కిషోర్ కి వినతిపత్రం అందజేశారు. డిఆర్ఓ మాట్లాడుతూ15 రోజుల్లో పేదలకు స్థలాలు చూపిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నేతలు టి సుబ్రమణ్యం, మాధవ్, జై చంద్ర, సాయి లక్ష్మి, వేణుగోపాల్, బుజ్జి, పోరాట కమిటీ నాయకులు హరి, రాజశేఖర్, సెల్వ రాజు, శివానందం, సత్య, ప్రకాష్, శీను సుజాతమ్మ, మమత, కుమారి, బి టి ఆర్ కాలనీ నాయకులు మునిరత్నం, బాదుల్లా, మోదీను, అమీదు పాల్గొన్నారు.